కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 18, జులై 2026 16 పేజీలు




2లో

ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి...



కార్గిల్ చెరువుకు కొత్త శోభ



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త సిరిసిల్ల పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఖిఅమృత్ 2ఖి స్కీం కింద రూ.1.32 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న కార్గిల్ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు శంకుస్థాపన చేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రికి జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి.గీతే, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు. శంకుస్థాపన అనంతరం మంత్రి కార్గిల్ యుద్ధ శకటాన్ని సందర్శించి, అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, అమృత్ 2 పథకం కింద ఈ చెరువులోకి మురుగునీరు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా దీనిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

వేలాది జీవాల గోస..

రెండు నెలలుగా మూతపడ్డ దవాఖానా!



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో గత రెండు నెలలుగా పశువైద్యశాల మూతపడి ఉండటం పశుపోషకులను,రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.కల్లెడ గ్రామం చుట్టుపక్కల ప్రాంతాల్లో కెల్లా అత్యధిక పశుసంపద కలిగిన కేంద్రంగా గుర్తింపు పొందింది. ఈ గ్రామంలోనే కాకుండా,దీనిపై ఆధారపడిన చుట్టుపక్కల పల్లెల్లో సైతం కలిపి వేల సంఖ్యలో ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల మందలు ఉన్నాయి.ఇంత భారీ సంఖ్యలో మూగజీవాలు ఉన్న ఈ ప్రాంతంలో నిరంతరం వైద్య సేవలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం.కానీ, గత రెండు నెలలుగా ఇక్కడ కనీసం ప్రాథమిక వైద్యం అందించే పశు వైద్యుడు లేక వ్యవసాయంతో పాటు పశుపోషణనే ప్రధాన జీవనాధారంగా నమ్ముకున్న ఇక్కడి రైతులకు ఈ పరిస్థితి కోలుకోలేని దెబ్బ తీస్తోంది. ప్రస్తుతం చలి, వర్షాకాలాల నేపథ్యంలో గొంతువాపు, జబ్బవాపు,నోటి వ్యాధి వంటి ప్రమాదకరమైన సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం పొంచి ఉంది.

2లో

పూర్తి డిజిటలైజేషన్ దిశగా

జిపిఎఫ్, పింఛన్ సేవలు..

ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్



2లో

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్, పింఛన్ సేవల్లో నాణ్యత, వేగవంతం పెంచేందుకు ఈ సేవలను పూర్తిగా డిజిటలైజేషన్ చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్ తెలిపారు. పింఛన్, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ సేవల అదాలత్, అకౌంట్స్, ఆడిట్, పెన్షన్, జిపిఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి వర్క్ షాప్ కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు. తెలంగాణ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, కలెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అదాలత్ కు విశేష స్పందన లభించింది.

కార్గిల్ చెరువుకు కొత్త శోభ

గడువులోగా పనులు పూర్తి చేయాలి అధికారులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదేశం

హాజరైన జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త సిరిసిల్ల పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఖిఅమృత్ 2ఖి స్కీం కింద రూ.1.32 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న కార్గిల్ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు శంకుస్థాపన చేశారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రికి జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి.గీతే, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, స్థానిక నేతలు ఘనస్వాగతం పలికారు. శంకుస్థాపన అనంతరం మంత్రి కార్గిల్ యుద్ధ శకటాన్ని సందర్శించి, అమర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, అమృత్ 2 పథకం కింద ఈ చెరువులోకి మురుగునీరు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా దీనిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అయితే, కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి పనుల్లో నాణ్యత లోపించడం, గడువు పొడిగించడం సరికాదని మండిపడ్డారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు ఉంటాయని, నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీలకు అమృత్ కింద రూ.400 కోట్లు కేటాయించామని, అందులో సిరిసిల్లకు రూ.105 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కేంద్రం పెద్ద ఎత్తున తెలంగాణకు నిధులిస్తోందని 12 ఏళ్లలో 13 లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందన్నారు. అయినా కేంద్రం ఏమిచ్చింది? తెలంగాణకు అన్యాయం చేస్తుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలాడుతున్నారు. అసలు తెలంగాణలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుందంటే



కేంద్రం ఇస్తున్న నిధులే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా నయాపైసా కూడా మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు ఇవ్వడం లేదని మండిపడ్డారు.సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా నయాపైసా ఇయ్యలేదని మోదీ ప్రభుత్వం వివిధ స్కీంల కింద నిధులు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.బాధాకరమైన విషయం ఏందంటే... అమ్రుత్ స్కీం కింద కేంద్రం నిధులిస్తుదని ఇదే విధంగా గ్రామాల అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులిస్తే...వాటిని అభివృద్ధి పనులకు కాకుండా కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతాల కోసం ఖర్చు చేస్తూ నిధులను డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా. కేంద్రం ఏ ఉద్దేశంతో నిధులిస్తుందో... ఆ లక్ష్యానికే ఉపయోగించాలని లేనిపక్షంలో ఆ నిధులను దారి మళ్లిస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం తీరు మారకుంటే కేంద్రానికి లేఖ రాస్తే నిధులు ఆగిపోయే ప్రమాదముందని హెచ్చరిస్తున్నానని తెలిపారు. అదే సమయంలో కేంద్ర నిధులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తామని సిబ్బంది జీతభత్యాలు, కరెంట్ బిల్లులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పైసలియ్యకపోతే ఎట్లా? కేంద్రం నిధులను దారి మళ్లించడం నిబంధనలకు పూర్తి విరుద్ధమని చెప్పారు. సర్పంచులను బెదిరించి సిబ్బంది జీతాలకు కేంద్ర నిధులను ఎట్లా ఖర్చు చేస్తారు? ఇకనైనా తీరు మార్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సెప్టెంబర్‌లోపు తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి... కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలి..

రెండో విడత మంజూరుపై దృష్టి పెట్టండి...

అర్హులైన పేదలకు ప్రాధాన్యమివ్వాలి.... కలెక్టర్ చిత్రా మిశ్రా..

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. తొలి విడత కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను సెప్టెంబర్‌లోపు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, పెద్ద ఎత్తున గృహప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి, రెండో విడతలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికపై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణ పనుల పురోగతి, బిల్లుల చెల్లింపులు, గృహప్రవేశాల నిర్వహణలో కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ జిల్లాగా నిలిచేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్లలో ఇప్పటివరకు 3,500 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్లను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన ఇళ్లకు సంబంధించిన బిల్లులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయని ప్రశ్నించారు. ఇసుక, సిమెంట్, ఇనుము వంటి నిర్మాణ సామగ్రి లభ్యతపై ఆరా తీశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన

ఒత్తిళ్లకు లొంగకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

జర్నలిస్టుపై దాడిని ఖండించిన అఖిలపక్ష పార్టీ నాయకులు

పెద్దపల్లి, ప్రభాతవార్త :

అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు లొంగకుండా జర్నలిస్టుపై దాడికి పాల్పడిన నిందితులపై కఠిన కేసులు నమోదు చేసి, వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అఖిలపక్ష పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సుమన్ టీవీ ప్రతినిధి శ్రీకాంత్‌పై ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే ఔట్సోర్సింగ్ పేషెంట్ కేర్ సిబ్బంది దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ విధులు నిర్వహించే హక్కు కలిగి ఉన్నారని, వార్తా సేకరణలో ఉన్న మీడియా ప్రతినిధులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి వారిపై దాడులు జరగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని నాయకులు అన్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో



పాటు, వారిని వెంటనే అరెస్ట్ చేసి బాధితుడికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల భద్రతను ప్రభుత్వం పూర్తి స్థాయిలో హామీ ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. మీడియాపై దాడులను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని, జర్నలిస్టుల స్వేచ్ఛను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, తెలంగాణ రక్షణ సేన నాయకులు సుభాష్, ప్రేమ్, మిట్టపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ తో అధిక లాభాలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :

ఆయిల్ ఫామ్‌తో అధిక లాభాలను పొందవచ్చని జిల్లా ఉ ద్యానవాన శాఖ అధికారి గడ్డం షాంప్రసాద్ తెలిపారు మండలంలోని పెగడపల్లి గ్రామ శివారులోని గోపగోని రంజిత్ తోటలో పామాయిల్ మొక్కలను శుక్రవారం నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ తోట వేసిన రైతులతో సమావేశమై తోటల నిర్వహణ, దిగుబడుల పెంపు, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, తెగుళ్లు మరియు పోషకాహార లోపాల నివారణపై సాంకేతిక సూచనలు అందించారు. ప్రస్తుతం సాగులో ఉన్న ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించి రైతులు అనుసరిస్తున్న మెరుగైన సాగు విధానాలను అభినందించారు.మండలంలో ఇప్పటికే విజయవంతంగా సాగవుతున్న ఆయిల్‌పామ్ తోటలను చూసి మరికొంత మంది



రైతులుఈపంటవైపుఆకర్షితులవుతున్నారని తెలిపారుఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మహేష్ , ఉద్యాన విస్తరణ అధికారి రాము, వ్యవసాయ అధికారిణి సంధ్య, మార్కెట్ చైర్మన్ చైర్మన్, తిరుపతి రెడ్డి,మాజి ఎంపీపీ సారయ్య గౌడ్, సర్పంచ్ రమేష్, ఎఈఓలు సతీష్, ఈశ్వర్,ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, శ్రీనివాస్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

అనాథలైన కుటుంబానికి గిద్దెమారి రమేష్ ఆర్థిక సహాయం

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన కనకం కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. కుటుంబ పెద్ద కనకం పోచమ్మ ఈ ఏడాది మే 26న మృతి చెందగా, రెండు నెలలు కూడా పూర్తికాకముందే ఆమె భర్త కనకం మల్లయ్య జూలై 16, 2026న కన్నుమూశారు.వీరికి ముగ్గురు కుమార్తెలు ఉండగా, వారికి ఇంకా వివాహాలు కాలేదు. ఒక కుమారుడు ప్రేమ వివాహం చేసుకున్నారు కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన గిద్దెమారి రమేష్ తన వంతు బాధ్యతగా కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కనకం పోచమ్మ మరణించినప్పుడు రూ. 2,000, కనకం మల్లయ్య అంత్యక్రియల కోసం రూ.1,500 అందజేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు అండగా నిలిచిన రమేష్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గోషిక లింగమూర్తి, తుడి సంపత్ తదితరులు, గ్రామస్తులు పాల్గొని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



పోక్సో కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష

20 వేల జరిమానా విధించిన పెద్దపల్లి పోక్సో ప్రత్యేక న్యాయస్థానం

ఓదెల, ప్రభాతవార్త: పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధిస్తూ పెద్దపల్లి పోక్సో ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది.పోలీసుల వివరాల ప్రకారం, ఓదెల మండలం లోని కొలనూరు గ్రామానికి చెందిన దున్నపోతుల కుమార్ (23) 9వ తరగతి చదువుతున్న బాలికను ప్రేమ పేరుతో వేధిస్తూ పరిచయం పెంచుకున్నాడు. అనంతరం ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించి రెండు సందర్భాల్లో లైంగిక దాడికి పాల్పడ్డాడు. కొంతకాలానికి బాలిక అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రిలో పరీక్షించగా గర్భవతిగా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వివాహం చేసుకోవాలని బాధితురాలు కోరినా నిందితుడు నిరాకరించడంతో ఆమె పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.అప్పటి ఎస్సై ఎస్. లక్ష్మణ్ కేసు నమోదు చేయగా, అప్పటి ఏసీపీ ఎస్. శరంగపాణి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. అనంతరం చార్జిషీట్ దాఖలు చేయడంతో పెద్దపల్లి పోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో విచారణ జరిగింది.విచారణలో ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి శ్రీమతి స్వప్నరాణి నిందితుడిపై అభియోగాలు రుజువయ్యాయని నిర్ధారించి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానా విధించారు.ఈ కేసులో నేరం రుజువు కావడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ కీలక పాత్ర పోషించారు.

భర్తను హత్య చేసిన భార్యకు యావజ్జీవ శిక్ష

10 వేల రూపాయల జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో జరిగిన భర్త హత్య కేసులో నిందితురాలికి జగిత్యాల ప్రధాన జిల్లా అండ్ సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించింది.పోలీసుల దర్యాప్తు వివరాల ప్రకారం 11నవంబర్ 2022 రాత్రి కొడిమ్యాల గ్రామంలో బత్తుల శ్రీను అనే వ్యక్తి తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో,అతని భార్య బత్తుల ప్రమీల అక్రమ సంబంధం నేపథ్యంలో భర్తతో వివాదానికి దిగింది.అనంతరం ఆమె భర్త శ్రీనును దారుణంగా హత్య చేసింది.ఈ ఘోరాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు మృతదేహాన్ని చీరతో ఉరివేసుకున్నట్లుగా అమర్చింది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కాగా,అప్పటి సీఐ బి.కోటేశ్వర్ మొదట దర్యాప్తు చేపట్టారు.ఆ తర్వాత సీఐ డి.రమణమూర్తి దర్యాప్తును పూర్తి చేసి కోర్టులో పక్కా ఆధారాలను సమర్పించారు.ఈ కేసు విచారణలో భాగంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు,కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. సాక్ష్యాధారాలను నిశితంగా పరిశీలించిన జగిత్యాల ప్రధాన జిల్లాఅండ్ సెషన్స్ జడ్జి రత్న పద్మావతి నిందితురాలు బత్తుల ప్రమీలను దోషిగా నిర్ధారిస్తూ యావజ్జీవ కారాగార శిక్షతో పాటు 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.కాగా,ఈ కేసులో నిందితురాలికి కఠిన శిక్ష పడేలా శాస్త్రీయ ఆధారాలతో నిరూపించడంలో ప్రతిభ కనబరిచిన పీపీ రామకృష్ణారావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు బి. కోటేశ్వర్,డి.రమణమూర్తి,సీఎమ్ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్,కోర్ట్ కానిస్టేబుల్ హరీష్,సీఎమ్ఎస్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

10 లక్షల సిసి రోడ్‌లకు శంకుస్థాపన

ప్రారంభించిన మండల ఫోరం అధ్యక్షులు రవికుమార్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లె గ్రామంలో వి.బి.జి. రామ్‌జీ స్కీం కింద రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం సంతోషకరమని తెలిపారు. ఈ పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అమూల్య, వార్డు సభ్యులు రాజ్‌కుమార్, శ్రీనివాస్, కందుల అనిత, తుడి అహల్య, దొడ్ల బాబురావు, కావేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

వ్యవసాయ బావి వద్ద వ్యక్తి ఆత్మహత్య

ఓదెల,ప్రభాతవార్త:

జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వరరావు (41) అనే వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.గండ్రపల్లి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వరరావు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కొంతకాలంగా మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవ పడేవాడని తెలిపారు15 రోజుల క్రితం కూడా భార్యతో గొడవ జరగడంతో ఆమె పుట్టింటికి వెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం గుంపుల గ్రామంలోని శ్రీ రామభద్ర ఆలయ పరిసరాల్లో రాజేశ్వరరావును గ్రామస్తులు గుర్తించారు. అనంతరం కంకణాల రవీందర్‌రెడ్డి వ్యవసాయ బావి వద్ద ఉన్న రావి చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకుని వేలాడుతున్న స్థితిలో శుక్రవారం ఉదయం గుంపుల గ్రామానికి చెందిన సకినాల సంపత్ గుర్తించారు.విషయాన్ని మృతుడి భార్య అనితకు సమాచారం అందించగా, ఆమె ఫిర్యాదు మేరకు పోత్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనపై పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై సనత్ రెడ్డి తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గంభీరావుపేట మండలంలో చోటు చేసుకుంది. మండల కేంద్రా నికి చెందిన గంధ్యాడపు స్వామి (30) గురువారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చలేక మద్యానికి బానిసై మనస్థాపానికి గురవుతూ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టుగా కుటుంబీకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎవరిపైనా ఎటువంటి అనుమానం లేదని పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టంకై తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

సారంగాపూర్‌లో గొలుసు దొంగల అరెస్ట్

మహిళలు అప్రమత్తంగా ఉండాలన్న ఎస్ఐ పి. గీత

సారంగాపూర్ ప్రభాత వార్త :



పొతారం గ్రామంలో ఓ మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెల తాడును దొంగిలించడానికి ప్రయత్నించిన ఇద్దరు నిందితులను సారంగాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం.. జన్నారం మండలం పోనకల్ గ్రామానికి చెందిన చింత రమణ , ఎనగందుల వినయ్ అనే ఇద్దరు యువకులు జల్సాలకు బానిసయ్యారు. సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు అలవాటు పడ్డారు. ఈ క్రమంలోనే ఈ నెల 14న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో పొతారం గ్రామంలో ఓ మహిళ పుస్తెల తాడు లాగేందుకు ప్రయత్నించారు.కాగా, శుక్రవారం వారు మళ్లీ దొంగతనం చేయాలనే ప్లాన్‌తో లక్ష్మీదేవి పల్లి గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా సారంగాపూర్ పోలీసులు వారిని పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, పొతారం గ్రామంలో తామే నేరానికి పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నారు. దీంతో వారిద్దరినీ అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు సారంగాపూర్ ఎస్.ఐ. పి. గీత తెలిపారు.మహిళలకు పోలీసుల విజ్ఞప్తి:ఈ సందర్భంగా ఎస్ఐ గీత గ మండల ప్రజలకు పలు సూచనలు చేశారు:ఒంటరిగా తిరిగే లేదా పొలం పనులకు వెళ్లే మహిళలు బంగారం ధరించేటప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు .వయసు పైబడిన వృద్ధ మహిళలు బయటకు వచ్చేటప్పుడు మెడలో బంగారం ధరించకుండా ఉండటం మంచిదన్నారు .గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చి, అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై గీత మండల ప్రజలకు పలు సూచనలు చేసారు

మేడిపల్లి మండలంలో గురుకుల పాఠశాల, పొరుమల్ల గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మేడిపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో విద్యార్థుల సంక్షేమం, రైతుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం మేడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించడంతో పాటు, పొరుమల్ల గ్రామంలో రైతులతో సమావేశమై సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడిపై అవగాహన కల్పించారు. ముందుగా మేడిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, డైట్ మెనూ అమలు, తాగునీటి సదుపాయాలు, కిచెన్ నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఆహారం నాణ్యత, రుచి, సమయానికి భోజనం అందుతున్న తీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా నాణ్యమైన, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా భోజనం అందించాలని,



వంటశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులకు సురక్షి తమైన, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పొరుమల్ల గ్రామంలో రైతులతో సమావేశమైన కలెక్టర్, సూపర్ ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వలు తక్కువగా ఉండటంతో కాలువల ద్వారా సాగునీరు అందించే పరిస్థితి లేదని, అధిక నీటి అవసరం ఉండే వరి సాగుకు బదులుగా సరుగుడు, ఆయిల్ పామ్, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. పొరుమల్ల గ్రామ రైతులు ఇప్పటికే కొంత మేర పంట మార్పిడికి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్న కలెక్టర్, డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ షీట్ల సబ్సిడీలు, కోత యంత్రాల లభ్యత వంటి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే రైతుల వివరాలతో సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి కె. రాము, జిల్లా సంక్షేమ అధికారి కె. రాజ్‌కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, తహసీల్దార్, ఎంపీడీవో, మండల విద్యాధికారి, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామ సభలు నిర్వహించిన భూముల రీసర్వే పనులు వేగవంతం చేయాలి

కథలాపూర్ లోని మోడల్ స్కూల్ లో మధ్యాహ్నం భోజనం తనిఖీ

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత

కథలాపూర్/కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వా మ్యంతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కథలాపూర్, కోరుట్ల మండలాల్లోని నాగమళ్లప్ప కుంట, ధర్మారం గ్రామాల్లో నిర్వహించిన భూముల రీసర్వే అవగాహన సదస్సులు, కథలాపూర్ మండలంలోని మోడల్ స్కూల్ మధ్యాహ్నం భోజనం తనిఖీలో పాల్గొన్నారు. గ్రామ రైతులు, ప్రజలకు రీసర్వే ప్రక్రియ, దాని ప్రాముఖ్యత, సర్వే నిర్వహణ విధానం, ప్రభుత్వ మార్గదర్శకాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత మాట్లాడుతూ సర్వే, బౌండరీస్ యాక్ట్ , 1923 నిబంధనల ప్రకారం భూముల రీసర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని, రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలు, సరిహద్దులు, రికార్డులను పరిశీలించి సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. గ్రామ సభల ద్వారా భూ యజమానుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రీసర్వేపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. భూ వివాదాల నివారణకు, ఖచ్చితమైన భూ రికార్డుల నిర్వహణకు రీసర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనంతరం కథలాపూర్ మండలం మోడల్ పాఠశాలలోని తరగతి గదులు, తాగునీరు, పారిశుద్ధం, వంటశాల, భోజనశాల తదితర సౌకర్యాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో మమేకమై వారి విద్యాభ్యాసం, బోధన విధానాలపై ఆరా తీశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యారంగంలో ప్రతిభ కనబరచాలని సూచించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం నేర్చుకునే తపనతో ముందుకు సాగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కథలాపూర్, కోరుట్ల తహసీల్దార్ లు రాజ్ మహ్మద్, కృష్ణ చైతన్య, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్స వాలు నిర్వహిస్తున్నారు. వారాహి నవరాత్రులు ఆషాడమాసంలో 9 రోజులపాటు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని ఈ సమయంలో వారాహి దేవిని పూజించడం ద్వారా భక్తులు శత్రువుల నుండి దక్షి ణ పొందుతారని కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నవరాత్రులు జులై 15 నుండి జూలై 24 వరకు నవరాత్రులు నిర్వహిస్తామని, జూలై 25 నాడు వారాహి మాత నిమజ్జనం జరుగుతుంది. గురువారం రాత్రి రెండవ రోజు సందర్భంగా వారాహి మాత ఉత్స వ మూర్తికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో కోరుట్ల మున్సి పల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ లు విచ్చేసి, వారాహి మాతను దర్శించు కొని ప్రత్యేక పూజ నిర్వహించారు. వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజించడం ద్వారా శత్రువుల నుండి దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ము తారన్నారు. త్రిశక్తి మాత దేవాలయంలో గత సంవత్సరం వారాహి దేవి నవ రాత్రులు జరుపుతున్నామని ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భీమారం, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కే బలమని, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్ ప్రోగ్రాం ఇన్‌చార్జ్, కాంగ్రెస్ నాయకులు, వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ కుమార్ అన్నారు. భీమారం మండలం ఓడ్యాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ సర్ ప్రోగ్రాం కింద గ్రామంలో ఓటర్ నమోదు ప్రక్రియ ఇప్పటికే 90 శాతం మేర ఆన్‌లైన్ ద్వారా పూర్తయిందని తెలిపారు. మిగిలిన అర్హులందరినీ నమోదు చేసి త్వరలోనే 100 శాతం లక్ష్యాన్ని చేరుకుంటామని చెప్పారు. గ్రామ కార్యదర్శి రమ్య, బీఎల్ఓ బావమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ శైలజ, ఆశా వర్కర్ జమునతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞ కరపత్ర ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో వాసవి కళ్యాణ భవనములో నిర్వహించనున్న శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన జ్ఞానయజ్ఞం కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు కోరుట్లలోని వాసవి కళ్యాణ భవనం వేదికగా ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వర శర్మ శ్రీ బ్రహ్మ మహాపురాణంలోని ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక విశేషాలను భక్తులకు అందించనున్నారని తెలిపారు. సనాతన ధర్మ పరిరక్షణ, భారతీయ సంస్కృతి పరిరక్షణ, కుటుంబ విలువల పెంపు, యువతలో ధర్మబోధ కల్పించడమే ఈ జ్ఞానయజ్ఞం ప్రధాన లక్ష్ యమని పేర్కొన్నారు. నేటి సమాజంలో పురాణాలు కేవలం కథలు కావని, అవి మనిషి జీవితానికి మార్గదర్శకాలని వారు వివరించారు. ఈ ఏడు రోజుల జ్ఞానయజ్ఞంలో ప్రతి కుటుంబం పాల్గొని, ఆధ్యాత్మిక చింతనతో పాటు ధార్మిక విలువలను తెలుసుకొని జీవితంలో ఆచరించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికిష్ణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, పురాణ నిర్వహణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్,ప్రముఖులు సీనియర్ పిల్లల వైద్యులు డాక్టర్ గంద్ర దిలీప్ రావు, రాచమడుగు శ్రీనివాస్ రావు, వనపర్తి చంద్ర మోహన్, కట్కం రంజిత్, గంప శివ కుమార్, రుద్ర సుధాకర్, గుండేటి భృగు మహర్షి, మంచాల రాజలింగం, శక్కరి అశోక్, ఎలిమి శంకర్, చలిగంటి వినోద్ కుమార్, ఎలిమి బుచ్చన్న, కొత్త గణేష్,శ్రీపతి శివ కుమార్, భోగ శ్రీధర్, శక్కరి సతీష్, ఏనుగందుల రాజేంద్ర ప్రసాద్, మేడి లక్ష్మీ ్మకాంత్ గుప్తా , కట్టెకొల జనార్ధన్,జ్ఞానయజ్ఞ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమంలో వివరాలు అందజేయాలి

మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత

గంగాధర్ కోరుట్ల, ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని తమ వివరాలను సంబంధిత బిఎల్ఓ లకు అందజేయాలని మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ 5, 6 వార్డులకు సంబంధించి 125,126,127 వార్డులలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు తమ వివరాలను స్థానిక బిఎల్ఓ లకు అందజేయాలని ఇందులో పార్టీ శ్రేణులు ముందుండి ఓటర్లకు తగిన విధంగా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా మిస్ అవ్వకుండా చూడాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులదేనన్నారు ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, 5,6వ వార్డుల బిఎల్ఓ లు, వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, ఆశా వర్కర్లు, వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా లలితా సహస్రనామ పారాయణం

గోదావరిఖని, ప్రభాతవార్త:

వారాహి అమ్మవారి గుప్త నవరాత్రుల (వారోత్సవాల) సందర్భంగా జవహర్ నగర్‌లోని జయ దుర్గా దేవి ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహికంగా శ్రీ లలితా సహస్రనామ పారాయణం నిర్వహించి అమ్మవారిని భక్తిపూర్వకంగా ఆరాధించారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య మహా హారతి నిర్వహించగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. అర్చకులు రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు, కుంకుమార్చనలు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టగా పెద్ద సంఖ్యలో భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో కళ్యాణ్‌నగర్ ప్రాంతానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు విశేషంగా పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు. అమ్మవారి అనుగ్రహం అందరిపై ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో .....గడ్డం స్వప్న మంజుల లక్షి మ్మ జయ అక్షి త మమత పద్మ వర మోనిక అన్నపూర్ణ స్రవంతి విల్యావణ్య స్వప్న అప్పల



సప్త వాణి కాంత ముస్తాల జయ నల్మాస్ పర్మజిని రజిత సుహాసిని రమ రాణి రోజా సంతోషి స్వాతి శ్రీలత,ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. భక్తుల గోవింద నామస్మరణలు, మంగళవాయిద్యాల నడుమ ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది.

వీధుల్లో తిరుగుతున్న 14 మంది మానసిక అస్వస్థుల రెస్క్యూ

జగిత్యాల టౌన్ పోలీసుల మానవతా దృక్పథం

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,ఆదేశాల మేరకు,డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనలతో జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై,బస్టాండ్ పరిసరాల్లో ఇతర బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తూ ప్రజలకు,ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తూ,తమకు తాము ప్రమాదానికి గురయ్యే పరిస్థితుల్లో ఉన్న మొత్తం 14 మంది మానసిక అస్వస్థత కలిగిన వ్యక్తులను జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ పి.కరుణాకర్ తన సిబ్బందితో కలిసి సురక్షి తంగా రెస్క్యూ చేశారు.రెస్క్యూ చేసిన వారిపై మెంటల్ హెల్త్‌కేర్ యాక్ట్-2017 నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.వైద్యుల నివేదికల ఆధారంగా వారి మానసిక ఆరోగ్య పరిస్థితిని నిర్ధారించిన అనంతరం సంబంధిత



న్యాయస్థానంలో హాజరుపరిచారు.మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు తదుపరి చికిత్స,సంరక్షణ నిమిత్తం వారిని హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ ప్రభుత్వ మానసిక వైద్యశాలకు తరలించినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ,మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వీధుల్లో సంచరిస్తున్న వ్యక్తులను నిరక్ష ్య్లు చేయకుండా వారికి అవసరమైన వైద్య సహాయం అందించడం పోలీసుల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112కు సమాచారం అందించాలని కోరారు.ప్రజల ప్రాణ భద్రతతో పాటు ఇలాంటి వారికి తగిన వైద్యం,సంరక్షణ అందేలా జిల్లా పోలీసులు నిరంతరం మానవతా దృక్పథంతో చర్యలు కొనసాగిస్తారని ఆయన స్పష్టం చేశారు.

ఆరుతడి పంటలే వేయండి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల రైతులు వాతావరణాన్ని బట్టి ఆరుతడి పంటలనే ఎంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి సంధ్య తెలిపారు ప్రస్తుత ఎలినినో ప్రభావం తోచెదురు ముదురుగా చినుకులు తప్పితే సీజన్ మొత్తంలో వ్యవసాయానికి పనికొచ్చే వర్షాలు పడవని వాతావరణ అధికారులు తెలుపుతున్నారు వర్షాలు లేకపోవడం వలన చెరువులు నిండే పరిస్థితి లేదనిఎక్కువ ఉష్ణోగ్రతలు వేడి వడగాల్పులు వీస్తాయి. దీనివల్ల మొక్క త్వరగా బెట్టకు వస్తుందివర్షాలు లేకపోవడం చెరువులలో నీటి తో నిండకపోవడం, వలన పంటలు ఎండిపోతాయన్నారు అధిక ఉష్ణోగ్రతలు వడగాల్పుల వలన, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతాయ నీ తద్వారా బోర్లలో బావులలో నీటి లభ్యత బాగా , తగ్గిపోతాయని రైతులకు సూచించారు అందువల్ల ప్రస్తుత పరిస్థితి లో వరి సాగు ప్రమాద కరమైన విషయం గా భావించాలనివ్యవసాయ శాఖ పలు సూచనలు రైతులకుఅందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ తల్లి బోనాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ పాల్గొన్నారు. ముందుగా గ్రామ దేవత భూలక్షి మ్మకి ప్రత్యేక పూజలు చేసి ఆటోలతో ప్రధాన వీధుల గుండా బాణాసంచా తెలుస్తూ ర్యాలీ నిర్వహించి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం దగ్గరలో ఉన్న పోచమ్మ ఆలయంలో బోనం చెల్లించారు. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షులు చింతల పరశురాం గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై మాసంలో శుక్రవారం బోనాలు చెల్లించుకుంటున్నామన్నారు శ్రీమల్లికార్జున స్వామి దయవల్ల , పోచమ్మ తల్లి కరుణతో గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసే పాడి పంటలు పండాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు మంద రామకృష్ణ, పసిడ్ల స్వామి క్యాషియర్. శాతాల కుమార్, నరెడ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ మృతుల కుటుంబాలకు 5 లక్షల సాయం వెంటనే విడుదల చేయాలి

తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ఆనంతారం గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు జలపతి విదేశాల్లో మృతిచెందడంతో,ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారంనాడు మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. తమ ప్రాంతం నుంచి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉందని పేర్కొన్నారు.తాను పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సమయంలో ముఖ్యమంత్రితో చర్చించి, విదేశాల్లో మృతి చెందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అమలు చేయించినట్లు ఆయన గుర్తుచేశారు.అయితే, గత ఏడాది కాలంగా గల్ఫ్ దేశాల్లో మృతిచెందిన సుమారు 200 మంది కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందలేదని,చెక్కులు మంజూరైన వారికి కూడా ఇప్పటి వరకు నిధులు విడుదల కాలేదని ఆరోపించారు.రాష్ట్రంలో ఉపాధి అవకాశాల కొరత కారణంగా యువత విదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి కోసం వెళ్లి గల్ఫ్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న 5 లక్షల ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని బాధిత కుటుంబాలకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లచ్చన్న, రాజు, జలేందర్, రాంచంద్రం, మోహన్, బషీర్, శ్రీపాల్, సురేందర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వనమహోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఇస్కా ఫౌండేషన్ ఫౌండేషన్ రోటరీ క్లబ్ రెడ్ క్రాస్ ఆపి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పండ్ల మొక్కలు నాటడం, జల్ ప్రతిజ్ఞ, హార్ట్‌ఫుల్ నెస్ వారి వ్యాసరచన పోటీలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, కౌన్సిలర్ లు అరవ లక్షీ మ్మ రాజు, మమత రామకృష్ణ రెడ్డి, కూతురు శేఖర్ , కార్యక్రమం నిర్వాహకులు, ఇస్కా ఫౌండేషన్ నిర్వాహకులు, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్ టివి సూర్యంతోపాటుగా త్రివేణి సాగర్, ఏంటోను ముత్తు, పాల్తేపు భూమేష్, ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, మాజీ ్మ్ల్ సభ్యులు సుధాకర్ రావు, గంగరాజు,శరత్ రావు,రహీం,నాయకులు,విద్యార్థులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతోపాటుగా సామాజిక కార్యక్రమాలై అవగాహనా పెంచుకోవాలని అన్నారు. విద్యారంగం మరింతగా అభివృద్ధి చెందడానికి గాను శాసనసభ్యుడిగా తనవంతు కృషి చేస్తున్నానన్నారు. బాలికల, బాలుర జూనియర్ కళాశాలల అభివృద్ధికి సుమారుగా 2 కోట్ల 16 లక్షల వ్యయంతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని వివరించారు. అనంతరం జలసంరక్షణ పై ప్రతిజ్ఞ చేయించి, హార్ట్‌ఫుల్నెస్ వారి వ్యాసరచన పోటీలలో ప్రతీ విద్యార్థి పాల్గొనాలని పిలుపునిచ్చారు.



ముళ్ళపొదలు పిచ్చి మొక్కల తొలగింపు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ (నిమ్మపల్లి) వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు పిచ్చి మొక్కలతో నిండి ఉండడంతో వాహన దారులకు ఇబ్బంది కలుగుతుందని తెలుపగా గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు జెసిపి సహాయంతో ముళ్లపదలను తొలగించారు.వారి వెంట పదవ వార్డు సభ్యులు శేరి నర్సింగం ఉన్నారు.

ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

సీజనల్ విజిలెన్స్ తనిఖీలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపులను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు మండల కేంద్రంలోని అన్నదాత ఫర్టిలైజర్ షాప్ తనిఖీ చేసి ఇందులో ఎవరువుల స్టాక్, రిజిస్టర్, ఈ పి ఓ ఎస్ మెషిన్ మొబైల్ అప్ తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో విజిలేన్స్, డి ఎస్ పి సీతారెడ్డి సిఐ, అనిల్ మండల వ్యవ సాయ అధికారి సంధ్య పాల్గొన్నారు



పశువుల్లో అంటువ్యాధుల నివారణకు టీకాలు

మండల ఇంచార్జి పశువైద్యాధికారి డాక్టర్ మనీషా.

మెట్‌పల్లి,ప్రభాతవార్త: పశువుల్లో అంటువ్యాధులు,పి.పి.ఆర్ (పారుడు రోగం)నివారణకు టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల ఇంచార్జి పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ అన్నారు.పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని చింతలపేట గ్రామంలో గొర్రెలు,మేకలలో వచ్చే ప్రమాదకరమైన పి.పి.ఆర్(పారుడు రోగం) నివారణ టీకాల కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.ఈసందర్భంగా డా.కొమ్మెర మనీషా పటేల్ మాట్లాడుతూ.. పి.పి.ఆర్. అనేది గొర్రెలు, మేకలలో వచ్చే అత్యంత ప్రమాదకరమైన వైరల్ అంటువ్యాధి అని, సంవత్సరంలోపు ఉన్న జీవాల్లో వ్యాధి తీవ్రత ఎక్కువ ఉంటుందని తెలిపారు.వ్యాధి సోకిన జంతువుల ముక్కు,నోటి స్రావాలు,కలుషితమైన ఆహారం,నీరు,గాలి ద్వారా ఈవ్యాధి ఇతర జంతువులకు వ్యాపిస్తుందని వివరించారు.అధిక జ్వరం, కళ్లు ముక్కు నుంచి స్రావాలు,నోటిలో పుండ్లు, విరేచనాలు,శ్వాస సమస్యలు,



నీరసం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని,కావున గొర్ల పెంపకం దారులు 3 నెలల పైబడిన పిల్లలకి పి.పి.ఆర్. టీకా తప్పనిసరిగా వేయించాలని, ఈ టీకా ఒకసారి వేస్తె 3 సంవత్సరాల వరకు నిరోధక శక్తి ఉంటుందని పేర్కొన్నారు.కావున ఇట్టి ఉచిత పి.పి.ఆర్. టీకాల కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకుని తమ జీవాలను ఈ వ్యాధి నుంచి రక్షించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ తొట్ల చిన్నయ్య,ఉపసర్పంచ్ లింగారెడ్డి,పశువైద్య సిబ్బంది రమాదేవి,గొర్ల కాపర్లు,తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే తహసీల్దార్ నీత

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ రీ సర్వే కార్యక్రమం చేయడం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ నీత అన్నారు. మండలంలోని వెల్లుల్ల అనుబంధ గ్రామం మసాయిపేట లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి-భూసర్వే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా.. ముఖ్య అతిథిగా సర్వే ఏడి కిషన్ ప్రసాద్ హాజరయ్యారు.సర్వే ఏడి కిషన్ ప్రసాద్ మాట్లాడుతూ..రైతులు భూసర్వే కార్యక్రమానికి పూర్తిగా సహకరించి,తమ భూముల హద్దులను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. భూముల రీ సర్వే ద్వారా భూ రికార్డులు పారదర్శకంగా రూపొందడంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలకు చెక్ పడుతుందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ గూడూరు తిరుపతి,ఆర్ఐ సంధ్యారాణి,మండల సర్వేయర్ గంగా నర్సయ్య,పంచాయతీ కార్యదర్శి నారాయణ,జిపిఒ రాజేశం, ఉప సర్పంచ్ శేఖర్,వార్డు సభ్యుడు రాజారెడ్డి,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి

పొలాస లలితమాత ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

మహిళలతో మార్మోగిన లలితా నామాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: లలితమాత అమ్మవారితో పాటు వారాహి మాతను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని శ్రీ లలితమాత ఆలయ ఆలయ ఫౌండరి చైర్మన్ చెల్లం స్వరూప తెలిపారు.జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని ప్రసిద్ధ 108 శ్రీ చక్ర సహిత లలితమాత ఆలయంలో శుక్రవారం వారాహి నవరాత్రుల్లో భాగంగా సుహాసినిలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని 108 శ్రీచక్రాలకు కుంకుమార్చన చేశారు. సకల సౌభాగ్యాలు, సుఖ సంతోషాలు కలగాలని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని వేడుకున్నారు.ఆలయంలో లలితా సహస్రనామ పారాయణం, మాణిద్విప వర్ణన పారాయణం జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం భక్తి భావంతో నిండిపోయింది. ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ... "వారాహి అమ్మవారి నవరాత్రుల్లో మనం చేసే ఈ సామూహిక పూజల వల్ల అమ్మ కరుణ తప్పకుండా మన గ్రామంపై ఉంటుందని పేర్కొన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలి. ప్రజలంతా ఆరోగ్యంగా, సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి. నవరాత్రుల్లో కొలువైన అమ్మ భక్తుల కోర్కెలను తీరుస్తుంది. పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లలితమాత ఆలయం చాలా శక్తివంతమైనదన్నారు. ఇక్కడ చేసే ప్రతి పూజకు విశేష ఫలితం ఉంటుందని,అందరూ భక్తితో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని" కోరారు.కార్యక్రమంలో పాంపట్టి రవీందర్,పాంపట్టి సులోచన, చెల్లం సత్తయ్య,ఎన్నన్న కిషన్ రెడ్డి, రమేష్ రెడ్డి,మహేందర్, మార కైలాసం, ఊటూరి కళ్యాణి, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీపూర్ మహాలక్ష్మీ బోనాల ఉత్సవాలు పోటెత్తిన భక్తజనం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం మహాలక్ష్మి బోనాల జాతర అత్యంత భక్తిశ్రద్ధలతో,వైభవంగా జరిగాయి. గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి వార్షిక బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ఊరంతా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.ఉదయం నుంచే మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో ముస్తాబై,నిష్ఠతో తయారు చేసిన బోనాలను నెత్తిన ఎత్తుకుని మంగళవాయిద్యాలు,కోలాటాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించి,మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

జగిత్యాల నుంచి తెలంగాణ రక్షణ సేనలో భారీ చేరికలు

నియోజకవర్గ ఇన్ ఛార్జి పవన్ రావు ఆధ్వర్యంలో తరలివచ్చిన సీనియర్ నాయకులు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పలువురు మాజీ సర్పంచ్ లు, మాజీ ప్రజాప్రతినిధులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ ఛార్జి పునుగోటి పవన్ రావు నేతృత్వంలో వందలాది నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయానికి తరలి వెళ్లారు. పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగిత్యాలలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపిచ్చారు. నియోజకవర్గ ఇన్ ఛార్జిగా నియామకం అయిన పవన్ రావును అభినందించారు. తనకు ఇన్ ఛార్జిగా అవకాశం ఇచ్చిన పార్టీ చీఫ్ కవితను పవన్ రావు ఘనంగా సత్కరించారు.

మెట్‌పల్లి వార్త

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అదనపు కార్యదర్శి రాంబాబుకు ఘన సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం రాష్ట్ర అదనపు కార్యదర్శిగా నియమితులైన మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాంబాబును మెట్‌పల్లి స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు రాంబాబుకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు చేపట్టడం మెట్‌పల్లి పట్టణానికి గర్వకారణమని పేర్కొంటూ, ఆయన సేవలు ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి మరింత దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్ కుమార్, చైతన్యనగర్ వాడకట్టు సంఘం అధ్యక్షుడు బండారి గోపికృష్ణ, బండారి ప్రసాద్, పడిగల పవన్, కోట వాసు, బండారి మారుతి, తాటికొండ శ్రీధర్, ఎలగందుల వేణుగోపాల్, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి ఎల్మి రవి, దొంతుల చక్రపాణి, సీహెచ్ మారుతి రాజు తదితరులు పాల్గొన్నారు.

దోస్త్ స్పెషల్ ఫేజ్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో దరఖాస్తు చేసుకోండి

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



దోస్త్ స్పెషల్ ఫేజ్ లో భాగంగా పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఏ,బీ కాం.ప్రథమ సంవత్సరం కోర్సుల్లో చేరటానికి ఈ నెల 20 నుంచి 26 వరకు దరఖాస్తు చేసుకోవాలని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు దోస్త్ ద్వారా డిగ్రీ కోర్సుల్లో దరఖాస్తు చేసుకోని విద్యార్థులు 400 రూపాయల రిజిస్ట్రేషన్ చార్జి చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటి వరకు వివిధ కళాశాలల్లో సి.సి ఓ.టి.పి ద్వారా చేరిన విద్యార్థులకు మాత్రం ఈ "దోస్త్‌స్పెషల్ దశ"లో అవకాశం లేదని ఆయన గుర్తు చేశారు. "ఇంటర్" ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇదే చివరి అవకాశమని,ఈ అవకాశాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకయ్య పిలుపునిచ్చారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి

సుల్తానాబాద్,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటిన స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థి ఎం. సంప్రీత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 12న సుల్తానాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జరిగిన 1000 మీటర్ల పరుగు పందెంలో సంప్రీత్ గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటాడు. ఈ విజయంతో ఈ నెల 18న మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే అర్హతను దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి పాఠశాలకు, సుల్తానాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సత్యం, సతీష్ జ్యోతి తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

కమర్షియల్ కాంప్లెక్స్ భవనం త్వరలో పూర్తి

రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ

జామా మసీదు విస్తరణకు రూ.45 లక్షల పనులకు శంకుస్థాపన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన కమర్షియల్ భవన నిర్మాణము త్వరలో పూర్తికానునట్లు తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జమా మసీద్ విస్తీర్ణకు రూ. 45 లక్షలతో నిర్మించనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు నమాజ్ చేసే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో జామా మసీదును విశాలంగా విస్తరించి, ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. తన స్వగ్రామమై ఇక్కడి చారిత్రక జామా మసీదు ప్రాంత ప్రజలకు ఎంతో ముఖ్యమైన ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందన్నారు. విస్తరణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మసీదు ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటుగా సుమారు రూ. 90 లక్షల వ్యయంతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నిర్మాణం పూర్తైన అనంతరం రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖుల సమక్షంలో ఘనంగా ప్రారంభోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు మహ్మద్ మహబూబ్ అలీ, సయ్యద్ ఘాజీద్దీన్ జుబైర్, మహ్మద్ యహ్యా అస్లం, సయ్యద్ సాదతుల్లా హుస్సేనీ, సయ్యద్ అసదుల్లా హుస్సేనీ, హఫీజ్ అబుల్ కలాం, మహ్మద్ వసీమ్, సయ్యద్ హాష్మీ, సఫీఉద్దీన్ నయీర్, యాసిన్ హుస్సేన్, మహ్మద్ రహీముద్దీన్, మహ్మద్ తాహిర్, సయ్యద్ షరీఫ్, సయ్యద్ విలాయతుల్లా లతోపాటు పలువురు పాల్గొన్నారు.

24 గంటలలో దొంగతనం కేసును చేదించిన ఎల్లారెడ్డిపేట పోలీసులు

ఎల్లారెడ్డిపేట, జులై 17,ప్రభాత వార్త

తిమ్మాపూర్ గ్రామంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ రాహుల్ రెడ్డి తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రుద్రోజు భాగ్య, భర్త సత్తయ్య, వయసు 35 సంవత్సరాలు, కులం వడ్రంగి అను ఆమె కుటుంబ సభ్యులతో కలిసి కొన్ని కారణాల వలన గత 02 నెలల నుండి గుండారం గ్రామంలో కిరాయికి ఉంటున్నారని, భర్త సత్తయ్య కి పని నిమిత్తం తిమ్మాపూర్ గ్రామంలోని తన ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టబడియుండి ఇంటి లోపల ఉన్న బీరువా తాళం పగలగొట్టడానికి ప్రయత్నించినట్టుగా ఉందని బీరువా తాళం పగలలేదని ఇంట్లో ఎటువంటి వస్తువులు పోలేదని రుద్రోజు భాగ్య ఇచ్చిన దరఖాస్తు పై ఎల్లారెడ్డిపేట ఎస్సై కె.రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు. దర్యాప్తులో భాగంగా గుగ్గిళ్ళ నరేష్, తండ్రి బాలయ్య, వయస్సు 28 సంవత్సరాలు, కులం కుమ్మరి, గ్రామం బొప్పాపూర్ మరియు గుగ్గిళ్ళ బాలకిషన్,తండ్రి దేవయ్య, 33 సంవత్సరాలు కులం కుమ్మరి,గ్రామం బొప్పాపూర్ అను ఇద్దరినీ అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ ఇద్దరికీ జ్యూడిషల్ రిమాండ్ విధించినారు.గుగ్గిల నరేష్ గతంలో గంభీరావుపేట మండలం, ఎల్లారెడ్డిపేట మండలాలలో దొంగతనం కేసులో జైలుకు వెళ్లి వచ్చినాడు.అత్యంత వేగంగా దొంగతనం కేసును చాకచక్యంగా చేదించిన ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి మరియు సిబ్బంది బాబయ్య ,రాజేందర్ లను ఎల్లారెడ్డిపేట సీఐ ఓ వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించినారు.

వార్డు అభివృద్ధికి కేంద్ర మంత్రి సానుకూల స్పందన

మంత్రిని సన్మానించిన 18వ వార్డు కౌన్సిలర్ మేరుగు మంజులశ్రీనివాస్


సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



స్థానిక పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విచ్చేసిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారిని 18వ వార్డు కౌన్సిలర్ మేరుగు మంజులశ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వార్డులో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల గురించి వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా 18వ వార్డులో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం, హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో పాటు వార్డు సమగ్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. కౌన్సిలర్ విన్నపంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించారని, వార్డు అభివృద్ధికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని కౌన్సిలర్ మేరుగు మంజులశ్రీనివాస్ తెలియజేశారు.

అభివృద్ధి పనులపై వినతి

గంభీరావుపేట ప్రభాత వార్త:



అభివృద్ధి పనులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. గంభీరావుపేట మండలంలోని పొన్నాలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవానికి మంత్రి విచ్చేసిన సందర్భంగా మండలంలోని నాగంపేట, కుర్దులింగంపల్లి, నర్మాల ఆయా గ్రామాల సర్పంచ్ లు గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రికి మినపత్రం అందజేశారు. నాగం పేట గ్రామంలోని వాటర్ ప్లాంట్, మరియు పైప్లైన్, కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి మంత్రికి వినతి పత్రం అందజేశారు, అదేవిధంగా మండల పరిధిలోని దమ్మనపేట, తండా, నర్మాల గ్రామంలోని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించవలసిందిగా ఆయా గ్రామాల సర్పంచ్ లు దుంపల చంద్రశేఖర్ రెడ్డి, బుక్య రమేష్, అర్చనలు వినతి పత్రం అందజేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, మాజీ మండల బిజెపి అధ్యక్షులు గంట అశోక్, నాయకులు రాజేందర్ రెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామార్శించిన బండి సంజయ్

ముస్తాబాద్ ప్రభాత వార్త:



కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్ రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా ముస్తాబాద్ మండల ములోని కొండపూర్,ఆవునూర్, గూడెం, గ్రామాల్లోని బీజేపీ నాయకుల మృతుల కుటుం బాలను శుక్రవారం పరామర్శించారు.మొదటగా,ఆవునూర్ గ్రామములో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి నివాసంలో ఏర్పాటు చేసిన విందుకు హాజరైనారు. అనంతరం అవునూర్ గ్రామములో గంగడి లక్ష్మారెడ్డి తల్లి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి,అనంతరంకొండాపూర్ గ్రామములో బీజేపీ కార్యకర్త సూతారి దేవయ్య తనతండ్రి బాలయ్య,తల్లి లక్ష్మి,చనిపోయినందున దేవయ్య కుటుంబాన్ని పరామర్శించి తనకు అండగా ఉంటానని అన్నారు.గూడెం గ్రామములో బీజేపీ నాయకులు దగ్గు నవీన్ తండ్రి ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి,అదే గ్రామానికి చెందిన ఈడుగురాల అంజయ్య ఇటీవలే తాటిచెట్టు పై నుండి క్రిందపడి మృతి చెందగా అతని కుటుంబాన్ని పరామర్శించి మండలములోని అవునూర్,గూడెం,కొండాపూర్ గ్రామాలకు చెందిన బీజేపీ నాయకుల మృతుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.ఈ పర్యటనలో బండి సంజయ్ వెంట బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి,కోల కృష్ణ,సంతోష్ రెడ్డి,చిటినేని శ్రీనివాస్ రావు,బీజేపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

3లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 49వ వార్డు కు చెందిన లవంగ లింగంఊపిరి తిత్తుల సమస్య తో బాధపడుతూ చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు పోతునుక మహేష్ ఎమ్మెల్యే దృష్టికి లింగం అనారోగ్యం విషయాన్ని తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా 3లక్షల ఎల్ ఓ సి నీ లింగం కొడుకు నాగరాజు, కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో అందజేశారు.వెంట డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య,నాయకులు లవంగ గంగాధర్ ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

రైతు బతుకు... అన్నమో రామచంద్ర

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఎల్నినో ప్రభావంతో అసలే వర్షాలు కురవకపోవడంతో ఇల్లంతకుంట మండల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఖరీఫ్ సీజన్‌ను ఆశగా ప్రారంభించిన రైతులు ఇప్పటికే నారుమడులు పోసినా,వర్షాభావంతో అవి ముదిరిపోతున్నాయి.వర్షాకాలం ఆరంభమై నెల దాటినా ఇప్పటి వరకు అనుకున్న వర్షం కురవక పోవడముతో కొద్దో గొప్పో నాట్లు వేయాల్సిన సమయం దాటిపోతుందనే ఆవేదనలో రైతులు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటున్నారు.నారుమడులను కాపాడేందుకు బోర్ల ద్వారా నీరు అందించే పరిస్థితి లేకపోవడంతో చాలా చోట్ల నార్లు ఎండిపోతున్నాయి.విత్తనాలు,ఎరువులు,సాగు ఖర్చుల కోసం అప్పులు చేసిన రైతులు పెట్టుబడులు తిరిగి వస్తాయో లేదోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వెంటనే మంచి వర్షాలు కురవకపోతే ఖరీఫ్ సాగు పూర్తిగా దెబ్బతింటుందని రైతులు చెబుతున్నారు.వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని పరిస్థితిని పరిశీలించి రైతులకు అవసరమైన సూచనలు ఇవ్వాలని,ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైతే ప్రత్యేక సాయం ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.ప్రస్తుతం ఆకాశం వైపు ఆశగా ఎదురు చూడటం తప్ప తమకు మరో మార్గం లేదని మండల రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్టోర్స్ కార్యాలయ పరిసరాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



స్టోర్స్ కార్యాలయ పరిసరాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు .శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని ఆర్మూడ్ రిజర్వ్ స్టోర్స్ విభాగాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టోర్స్ రికార్డుల నిర్వహణ విధానాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం ఆర్ ఐ స్టోర్స్ లో పోలీసు శాఖకు సంబంధించిన సామగ్రి నిల్వలు,వాటి సంరక్షణ, పోలీస్ స్టేషన్లకు పంపిణీ విధానాలను పరిశీలించారు . స్టోర్స్‌లోని వస్తువుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ రికార్డులను నిర్వహించాలని, అవసరమైన సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టోర్స్ కార్యాలయ పరిసరాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని , రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని,స్టోర్స్ నిర్వహణలో ఎలాంటి నిరక్ష్యానికి తావు లేకుండా చూడాలని ఆదేశించారు.ఎస్పీ వెంట ఆర్.ఐ లు మధుకర్, సురేష్, రమేష్, ఎస్.ఐ లు రాజు, స్టార్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను బండి సంజయ్‌కు వివరించిన సర్పంచ్‌లు

ఎల్లారెడ్డిపేట, జులై 17,ప్రభాత వార్త

పర్యటనలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలానికి వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కు బొప్పాపూర్, గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, కొండ రమేష్ గౌడ్ లు సమస్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కుటుంబ నియంత్రణతో ఆరోగ్యకర కుటుంబం

కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించే వారికి
ప్రోత్సాహక బహుమతులు
డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మోలిక వసతులపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో కుటుంబ నియంత్రణ పద్ధతులను ప్రజలు స్వచ్ఛందంగా అవలంబించాలని జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఉపాధికారి (డిప్యూటీ డీఎంహెచ్ఓ) డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 11 నుంచి 18 వరకు నిర్వహిస్తున్న తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న కుటుంబం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పునాది అని పేర్కొన్నారు.“ఒకరు ముద్దు – ఇద్దరు హద్దు“ అనే భావనతో కుటుంబ నియంత్రణను పాటించడంతో పాటు, గర్భధారణల మధ్య సరైన వ్యవధి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబ ఆర్థిక స్థితి కూడా బలోపేతం అవుతుందని వివరించారు.ప్రజల్లో కుటుంబ నియంత్రణపై ఉన్న అపోహలను తొలగించి అవగాహన కల్పించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించి అందుబాటులో ఉన్న సేవల గురించి ప్రతి కుటుంబానికి



తెలియజేయాలని కోరారు.జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రి, కోరుట్ల మెటపల్లి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో తాత్కాలిక కుటుంబ నియంత్రణ సేవలైన కాపర్‌టీ, అంతరా ఇంజెక్షన్, నిరోధ్‌తో పాటు శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులైన ట్యూబెక్టమీ, వాసెక్టమీ వంటి సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కుటుంబ నియంత్రణ పద్ధతులను స్వచ్ఛందంగా అవలంబిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణను స్వీకరించిన పలువురికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్ తో ప్రజల మద్దతు కూడగట్టాలని, టీ ఎస్ సీ పీ ఎస్ ఈ యు ఆధ్వర్యంలో నిర్వహించనున్న జనజాగరణ బస్సు యాత్రకు మద్దతుగా స్థానిక ఓల్డ్ హైస్కూల్ జగిత్యాల్లో గోడ పత్రికను పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఆవిష్కరించారు. టీ ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ గారు చేపట్టిన బస్సు యాత్ర తెలంగాణలోని అన్ని జిల్లాల గుండా జరుగుతుందని, మన జగిత్యాల జిల్లాలో ఈనెల 25, 26 తేదీలలో జన జాగరణ బస్సు యాత్రకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయ ఉద్యోగులు హాజరై మద్దతు తెలిపాలని



కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సిపిఎస్ ఈ యు నాయకులు గంగాధరి మహేష్, మహేష్ గౌడ్, భోగ శ్రీనివాస్, పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు ఏవియన్ రాజు, వెంకటేశం, చంద్ర ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వసంత, శ్రీదేవి, విద్యాదేవి, పద్మ, అనుజ, మాధవి, రమాదేవి, విజయ, అనిల్ రావ్, శ్రీధర్, వెంకటేశ్వరరావు, పరమేశ్వర్, సునీల్, రాజ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

వర్షాభావంతో రైతులు అప్రమత్తం కావాలి

వరి విస్తీర్ణం తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి
మండల వ్యవసాయ అధికారిని పి. జ్యోతి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, నిరంతర డ్రై స్పెల్ కారణంగా రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ పంటలను సంరక్షించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి సూచించారు. మండలంలోని చెప్యాల గ్రామంలో సాగులో ఉన్న పత్తి, కంది, వరి నాట్లను వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు)తో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో పత్తి, కంది పంటలు తీవ్ర తేమ ఒత్తిడికి గురవుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో మొక్కలు భూమి నుంచి నీరు, పోషకాలను గ్రహించే సామర్థం తగ్గిపోతుందని, దీంతో ఎదుగుదల మందగించి దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు రైతులు ఆకులపై పిచికారీ (ఫోలియర్ స్ప్రే) ద్వారా 2 శాతం యూరియా, 1 శాతం పొటాషియం నైట్రేట్, 19:19:19 లేదా 13:0:45 నీటిలో కరిగే ఎరువులను ఎకరానికి ఒక కిలో చొప్పున సూచించిన మోతాదులో నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. దీంతో మొక్కలు పోషకాలను త్వరగా గ్రహించి తేమ ఒత్తిడిని తట్టుకునే శక్తి పెరుగుతుందని, దిగుబడి నష్టాన్ని కొంతవరకు నివారించవచ్చని



వివరించారు. అనంతరం రైతులతో సమావేశమై ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గుతున్నాయని, బోర్లలో నీటి మట్టాలు క్షీణిస్తున్నాయని తెలిపారు. చెరువులు పూర్తిస్థాయిలో నిండే అవకాశాలు కూడా తక్కువగా ఉన్న నేపథ్యంలో మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా కొంతభాగంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, పెసలు, మినుములు, కంది, పొద్దుతిరుగుడు, ఆముదం వంటి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఆర్థిక నష్టాలను నివారించవచ్చని చెప్పారు. రాబోయే రోజుల్లో నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటిని పొదుపుగా వినియోగిస్తూ పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ శాఖ సూచనలను పాటించి నష్టాలను తగ్గించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి విజ్ఞప్తి చేశారు.

కరెంట్ షాక్‌తో రెండు మేకలు మృతి..

కన్నీరుమున్నీరవుతున్న రైతు

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో శుక్రవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి (కరెంట్ షాక్) గురై రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. గ్రామస్తులు మరియు స్థానిక లైన్‌మెన్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన చెప్యాల రాజన్న అనే రైతుకు చెందిన మేకలు మేత కోసం వెళ్లిన క్రమంలో, అక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రక్షణ కంచెకు తగిలాయి. ఆ కంచెకు కరెంట్ సరఫరా అవుతుండటంతో అవి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి.విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ



లైన్‌మెన్, అసిస్టెంట్ లైన్‌మెన్ తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అలాగే గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని, జీవనోపాధిని కోల్పోయి కన్నీరుమున్నీరవుతున్న బాధిత రైతు రాజన్నను పరామర్శించారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద రైతుకు మేకలే జీవనాధారమని, ఈ నష్టంతో ఆ కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ అధికారులు మానవతా దృక్పథంతో స్పందించి, బాధితుడికి తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

జగిత్యాల వార్త



కళా, సాహిత్య సేవలకు కళాశ్రీ గుండేటి రాజు లైఫ్ టైమ్ అచివ్ మెంట్ అవార్డ్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ సంస్థ అయిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు కు కె ఎం ఎస్ ఐకాన్‌అవార్డు 2026 సంవత్సరం కు గాను లైఫ్ టైమ్ అచివ్ మెంట్ అవార్డ్ ను కరీంనగర్ జిల్లాకు కు చెందిన కె ఎం ఎస్ అధినేత మిలినియం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు రాష్ట్ర స్థాయిలో కళా, సాహిత్య రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రముఖులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల జూలై 19 ఆదివారం రోజున కళా భారతి లో జరిగే కార్యక్రమంలో అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ అవార్డు పట్టగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, టి. వి. సూర్యం, కె.వి. నరేందర్, కవయిత్రులు అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మీ, వాణి, డా. చిందం సునీత, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రైతులు,వ్యాపారస్తులకు డబ్ల్యూడీఆర్ఏ చట్టంపై అవగాహన సదస్సు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులు, వ్యాపారులు,రైస్ మిల్లు యజమానులకు వేర్‌హౌసింగ్ డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ చట్టంపై శుక్రవారం ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించారు.సంఘ అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన,జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ శ్యామ్ కుమార్ ముఖ్య వక్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ,డబ్ల్యూడీఆర్ఏ చట్టం ముఖ్య ఉద్దేశాలను,గిడ్డంగుల నమోదు విధానాన్ని వివరించారు.రైతులు తాము పండించిన పంటను గుర్తింపు పొందిన గిడ్డంగుల్లో భద్రపరచడం ద్వారా మార్కెట్‌లో అనుకూల ధర లభించే వరకు నిల్వ ఉంచుకోవచ్చని తెలిపారు. గిడ్డంగి రసీదు ఆధారంగా బ్యాంకుల నుండి తక్కువ వడ్డీకే రుణ సౌకర్యాలు పొందే అవకాశం ఉంటుందని,దీనివల్ల రైతులకు తక్షణ ఆర్థిక అవసరాలు తీరడమే కాకుండా పంట నిల్వ సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు.పంట అనంతర నష్టాలను తగ్గించుకోవడానికి ఈ విధానం ఎంతో దోహదపడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్,సంఘ కార్యదర్శి గాజెంగి వేణు,సంఘ డైరెక్టర్లు అల్లాల రమేష్ రావు,ఆరుముల్ల గంగారాం,కొక్కుల శంకరయ్య, తోట గంగ రాజం,బేతి రాజవ్వ లక్ష్మి రెడ్డి,నీలం లక్ష్మి నర్సయ్య,ఏలేటి రాజిరెడ్డి,సిబ్బంది రాజేష్,మల్లేష్,సుమన్,నవీన్,అజయ్,నారాయణ స్థానిక రైతులు, వ్యాపారులు,సహకార సంఘ సభ్యులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

కండ్లపల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి మోడల్ స్కూల్,హాస్టల్‌ను శుక్రవారం అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను, వంట గది పరిసరాలను ఆయన నిశితంగా పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు.అనంతరం ఆయన విద్యార్థులతో కాసేపు ముచ్చటించి,వారి విద్యా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాదేవి, ఎంపీఓ రవిబాబు,పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్,ఉప సర్పంచ్ చందశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్తి డిజిటలైజేషన్ దిశగా జిపిఎఫ్, పింఛన్ సేవలు..

ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్, పింఛన్ సేవల్లో నాణ్యత, వేగవంతం పెంచేందుకు ఈ సేవలను పూర్తిగా డిజిటలైజేషన్ చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్ తెలిపారు. పింఛన్, జనరల్ ప్రవిడెంట్ ఫండ్ సేవల అదాలత్, అకౌంట్స్,ఆడిట్, పెన్షన్, జిపిఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి వర్క్ షాప్ కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు.తెలంగాణ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్, కలెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అదాలత్ కు విశేష స్పందన లభించింది. పింఛను, జనరల్ ప్రావిడెంట్ ఫండ్ సొమ్ము జమ కావడంలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు ఈ అదాలత్ లో తమ దరఖాస్తులను సమర్పించారు. కొన్ని సమస్యలను అక్కడే పరిష్కరించిన అధికారులు, మరిన్ని దరఖాస్తుల పరిష్కారానికి రిటైర్డ్ ఉద్యోగులకు, డిడిఓ లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిత్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లోని డిడివో లు ఆడిట్ నియమ నిబంధనలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిపిఎఫ్ పింఛన్ ప్రతిపాదనలు పంపినప్పుడు సమగ్రంగా పరిశీలించి, నియమ నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు జత చేసి పంపాలని సూచించారు. రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఈ అంశాలపై అవగాహన కల్పించి ప్రతిపాదన తయారీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. తద్వారా ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేసిన వెంటనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి వారి ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో పొందుతారని తెలిపారు. రిటైర్మెంట్ తేదీ ముందుగానే తెలుస్తుంది, మూడు నెలల ముందే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు. ఉద్యోగి, అధికారి, ఉన్నతాధికారి, ట్రెజరీ అధికారులు సమన్వయంతో ఈ ప్రతిపాదనలు పంపిస్తే విరమణ పొందిన వారికి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన జిపిఎఫ్ పింఛను సమస్యల పరిష్కారం కోసం అన్ని జిల్లాల్లో అదాలత్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. అలాగే శాఖల వారీగా కూడా పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తున్నామని, పోలీస్, అటవీ తదితర శాఖలో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తయిందన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఆడిట్ అభ్యంతరాలు పింఛన్ జిపిఎఫ్ సమస్యలు ఈ అదాలత్ లో పరిష్కరిస్తున్నామని అన్నారు. ఇప్పటికే డిజిటలైజేషన్ సేవలు ప్రారంభించామని, ఆర్థిక వ్యవసాయ తదితర శాఖలు మోడల్ గా ఈ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో పూర్తి డిజిటలైజేషన్ దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పింఛను, జిపిఎఫ్ సమస్యలు పరిష్కారం కాక, అసలు సమస్య ఎక్కడ ఉందో తెలియక అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ వేదిక వారి ఇబ్బందులను తొలగిస్తుందని తెలిపారు. ఆడిట్ అభ్యంతరాలు, అకౌంట్స్ సందేహాలు ఈ కార్యక్రమం ద్వారా డీడివోలు నివృత్తి చేసుకునే అవకాశం వచ్చిందన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ప్రశాంతమైన జీవనం గడిపేందుకు పింఛన్ జిపిఎఫ్ ఎంతగానో ఉపయోగపడతాయని, అందువల్ల డిడివో లు అప్రమత్తంగా ఉండి సరైన విధంగా ప్రతిపాదనలు పంపాలన్నారు. విరమణ పొందిన వెంటనే వారికి సొమ్ము వచ్చేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ నరేష్ కుమార్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ అభయ్ అనిల్ సోనార్కర్, జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజు, కలెక్టరేట్ ఏవో సుధాకర్, వివిధ శాఖల డి డి వో లు, ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్లు, సబ్ ట్రెజరీ అధికారులు పాల్గొన్నారు.



రాంనగర్‌లో వినాయక మండపాల రచ్చ....!

ఒకే చోట మూడు మండపాలు....

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

భక్తిభావంతో జరుపుకోవాల్సిన వినాయక చవితి వేడుకలు, కరీంనగర్ రాంనగర్‌లో మాత్రం వర్గపోరుకు దారితీస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత కొన్ని ఏళ్లుగా ఒకే మండపంతో ఘనంగా జరుగుతున్న ఉత్సవాలు, నేడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయనే విమర్శలు వినిపిస్తున్నాయి...స్థానికుల కథనం మేరకు....రాంనగర్‌లోని ఓ ప్రధాన ప్రాంతంలో గతంలో ఒకే వినాయక మండపాన్ని ఏర్పాటు చేసేవారు. అయితే, ఈసారి అదే స్థలం కోసం రెండు వేర్వేరు గ్రూపులు పట్టుబడుతుండటంతో గందరగోళం నెలకొంది. ఈ పోటీ వెనుక స్థానిక రాజకీయ ఆధిపత్యం ఉందని, తమ వర్గం ఆధ్వర్యంలోనే మండపం ఉండాలనే పట్టుదల ఇరువర్గాల మధ్య అగాధాన్ని పెంచుతోందని స్థానికులు చర్చించుకుంటున్నారు.ఒక వైపు చవితి సమీపిస్తుండగా, మరోవైపు ఈ వివాదం ఎక్కడికి దారితీస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వివాదం రోడ్డున పడటంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఇరువర్గాలకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇచ్చినా, ఎవరూ వెనక్కి తగ్గడం లేదనీ తెలుస్తోంది...వినాయకుడు విఘ్న నివారకుడు...అటువంటి విఘ్నకర్త మండపం దగ్గరే ఖివిఘ్నాలుఖి సృష్టించబడటం విచారకరమనే చెప్పుకోవచ్చు...ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని ఈ ఖిమండప పంచాయతీఖిని సామరస్యంగా పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి.. శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు: 2టౌన్ సీఐ సృజన్ రెడ్డి....రెండు వర్గాల వారినీ పిలిపించి మాట్లాడాము....ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి....శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటాం..



మార్కెట్ యార్డులో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు పనులు పరిశీలన

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం, పాలు అందించి ఆకలి తీర్చే హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్.. జిల్లా కేంద్రంలోని ప్రధాన మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసే సెంట్రలైజ్డ్ కిచెన్ పనులను శుక్రవారం కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులకు, మార్కెట్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ షెడ్డు ఏర్పాటు పనులు చేసుకోవాలని ట్రస్ట్ డీజీఎం (ఆపరేషన్స్) రాముకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ షర్మిల, మార్కెట్ చైర్మన్ ఆకుల నరసయ్య, మార్కెట్ సెక్రెటరీ సయ్యద్ హమీద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు...



భరత్ కు ఆటో కొనిచ్చిన బండి సంజయ్....

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మానవత్వం చాటుకున్నారు. హిందుత్వ నినాదాలతో ఆటో నడుపుతున్న భరత్ అనే యువకుడిని ప్రోత్సహిస్తూ, అతనికి కొత్త ఆటోను కానుకగా కరీంనగర్ లో శుక్రవారం అందజేశారు. జ్యోతినగర్ నుంచి మంకమ్మతోట, గీతాభవన్, బస్టాండ్, బోయవాడ మీదుగా లక్ష్మీ నగర్ వరకు భరత్ ఆటోను స్వయంగా నడుపుకుంటూ వెళ్లిన బండి సంజయ్, కొత్త ఆటోను భరత్‌కు అందించారు. హిందుత్వ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న భరత్ కృషిని అభినందించిన మంత్రి, అతనికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇదే పర్యటనలో భాగంగా లక్ష్మీ నగర్ ప్రాంతంలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు...





సీ్స ఎస్టీ కోర్టు పిపిగా కృష్ణమూర్తి

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:

కరీంనగర్ ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక కోర్టు పబ్లిక్ ప్రా సి క్యూటర్ గా కృష్ణమూర్తిని నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి అడిషనల్ సెషన్స్ కోర్టు అడిషనల్ పిపి గ్రేడ్ వన్ గా వున్న కృష్ణమూర్తి ఇక్కడికి బదిలీపై రానున్నారు. ప్రస్తుతం కరీంనగర్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ అడ్మిన్ గా ఉన్న డి శరత్ స్థానంలో ఇంచార్జీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ అడ్మిన్ గా నియామకం జరిపారు. ఈ రెండు బాధ్యతలను ఆయన నిర్వర్తించనున్నారు.

అల్ఫోర్స్ విద్యార్థుల జిల్లా కోర్టు క్షేత్ర పర్యటన

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

విద్యార్థులకు క్షేత్ర పర్యటనతో విషయాల పట్ల విస్తృతమైన అవగాహన వస్తుందని పాఠశాల నిర్వాహకులు 8, 9 విద్యార్థులకు అంతర్జాతీయ



న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కోర్టును శుక్రవారం సందర్శించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రతి జిల్లాలో కోర్టులు ప్రజలకు న్యాయం అందజేయడానికి ఉంటాయన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తుందని ప్రధానంగా సామాజిక న్యాయం పై దృష్టి పెరుగుతుందని చెప్పారు. విద్యార్థులకు సామాజిక అవగాహనతో పాటు ప్రధానంగా వివిధ సామాజిక అంశాల పట్ల విస్తృతమైన అవగాహన కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్,పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు....

ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందజేత

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

మానేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం చెర్లబూతుకూరు గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అవసరాల కోసం రూ. 18,500 విలువ చేసే సౌండ్ సిస్టమ్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు అందజేశారు. దాత లయన్ వెంకటేశ్వర్లు ఈ సౌండ్ సిస్టమ్‌ను పాఠశాలకు విరాళంగా అందించారు.క్లబ్ ప్రెసిడెంట్ లయన్ వరాల జగన్, సెక్రటరీ లయన్ పెద్ది శరత్ కుమార్, ట్రెజరర్ లయన్ ఆడెపు సంపత్, జోన్ చైర్మన్ లయన్ గుండా రాజశేఖర్,తదితరులు తదితరులు పాల్గొన్నారు.



కమలాపూర్ మండల చేనేత సంఘాల నూతన అధ్యక్షులకు ఘన సన్మానం

కమలాపూర్: ప్రభాత వార్త

కమలాపూర్ మండలంలోని వివిధ చేనేత సహకార సంఘాలకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఘనంగా సన్మానించారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో కమలాపూర్, మర్రిపల్లిగూడెం, గోపాలపూర్ చేనేత



సహకార సంఘాలకు అధ్యక్షులుగా ఎన్నికైన బైరి జనార్ధన్, పోరండ్ల రమేష్, మామిడాల రమేష్, మర్యాదపూర్వకంగా ప్రణవ్ బాబు ని కలిశారు. ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సంఘ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులకు శాలువాలతో సత్కరించి వారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన వొడితల ప్రణవ్ బాబు, చేనేత వృత్తి మన సంస్కృతికి నిదర్శనమని, కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. చేనేత సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి రావాల్సిన ప్రతి రూపాయి నిధిని తీసుకొస్తామని, సంఘాలకు, చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు ఐక్యంగా పనిచేసి సంఘాలను లాభాల బాటలో నడిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివశంకర్.., క్యాతం రవీందర్, మెండు రాంబాబు, చేరాల వెంకట్రాజం, బొల్లం రాజిరెడ్డి, పుల్ల శోభన్.. తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ పకడ్బందీగా అమలు చేయండి

-- కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్ బాబు ఆదేశం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా, ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పులకు తావివ్వకుండా ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ పకడ్బందీగా అమలు చేయాలని నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న నియోజకవర్గ స్థాయి సర్ కోఆర్డినేటర్ల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటర్ల సవరణ ప్రక్రియను బూత్ కోఆర్డినేటర్లు క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించాలని, ప్రతి ఒక్క అర్హుడికి ఓటు హక్కు కల్పించే బాధ్యతను భుజాలకెత్తుకోవాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో ప్రతి ఓటరు అత్యంత కీలకం కానున్న నేపథ్యంలో, బూత్ లెవెల్ ఏజెంట్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, నకిలీ ఓట్ల తొలగింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కోరారు. ఎన్నికల కమిషన్ పొడిగించిన ఈ అదనపు సమయాన్ని ఒక సువర్ణావకాశంగా భావించి, ప్రతి ఇంటా సర్వే నిర్వహించి అర్హులైన యువతీ, యువకులకు ఓటు హక్కు వచ్చేలా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో పని చేసే సమయంలో ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేదా స్థానిక సమస్యలు తలెత్తినా సమయం వృథా చేయకుండా వెంటనే నియోజకవర్గ స్థాయి ఇంచార్జీలకు, బూత్ లెవెల్ అధికారులకు సంబంధిత రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి తక్షణ పరిష్కారం చూపాలన్నారు. ఈ మొత్తం ప్రక్రియపై రాష్ట్ర పీసీసీ నాయకత్వం నిరంతరం నిఘా ఉంచిందని, ప్రతి ఒక్కరి పనితీరు ఆధారంగానే భవిష్యత్తు గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఓటర్ల సవరణ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రతి కార్యకర్త, నాయకుడు, కోఆర్డినేటర్ అంకితభావంతో కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ సదయ్య, హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, వీణవంక మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల వెంకట్, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కుల నాగమణి, మార్కెట్ డైరెక్టర్ దుబాసి బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబయ్య, సీనియర్ నాయకులు కొలిపాక రమేష్, సందమల్ల బాబు, అశు, అన్ని మండలాల, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలే...

రాష్ట్ర యువ మోర్చ ఉపాధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో సువర్ణ ఫంక్షన్ హాల్ లో జమ్మికుంట పట్టణ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర యువ మోర్చ ఉపాధ్యక్షులు



నరేడ్ల ప్రవీణ్ రెడ్డి హాజరై, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలోనే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని, మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలననే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు, రానున్న రోజుల్లో బిజెపి జెండా తెలంగాణ రాష్ట్రంలో ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తంచేశారు, ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జేడి మల్లేష్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకుర్ సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

విలాసాగర్ లో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఏసిపి.....

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం.....

ఏసిపి వ్యాసశెట్టి మాధవి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏడు సీసీ కెమెరాలను శుక్రవారం ఏసీపి వాసంశెట్టి మాధవి,



జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపి మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని అన్నారు. సీసీ కెమెరాల వల్ల నేరాలు అదుపులో ఉంటాయని, నేరాలకు పాల్పడిన నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఇంతగానో ఉపయోగపడతాయని అన్నారు.అలాగే సీసీ కెమెరాలు పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటి ఉపయోగాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గరిగంటి శ్రీకాంత్ (శ్రీధర్),ఎస్సై ఎన్ రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రంగమ్మపల్లిలో గ్రామ దేవతలకు నీలాభిషేకం చేసిన మహిళలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని రంగమ్మపెల్లి గ్రామంలో వర్షాలు లేక పత్తి మొక్కలు ఎండిపోతుండడంతో గ్రామస్తులతో కలిసి మహిళలు ఉదయాన్నే ఇంటికొక బిందెడు నీళ్లు తీసుకుని కులదైవాలకు జలాభిషేకం చేసి ,పాటలు పాడుతూ వర్షాలు పడాలని మహిళలంతా కలిసి గ్రామ దేవతలకు పూజలు చేశారు. పాడిపంటలు మంచిగా ఉండాలని, వర్షాలు కురవాలని వారు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.





అంబేద్కర్ - పూలే భవన నిర్మాణానికి ముందడుగు

-- మంత్రి, నియోజకవర్గ ఇంచార్జిలకు సన్మానం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

అంబేద్కర్ - పూలే భవన నిర్మాణ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ప్రక్రియలో చొరవ తీసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ని భవన నిర్మాణ కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి తమ సంపూర్ణ



సహకారం ఉంటుందని ప్రణవ్ బాబు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కమిటీ సభ్యులు ప్రణవ్ బాబు, మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బొరగాల మొగిలి, ఇల్లందుల సమ్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తునికి రవీందర్, బండారి సదానందం, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ వేల్పుల రత్నం, బాబు జగ్జీవన్ రామ్ జయంతి అధ్యక్షుడు మట్టెడ ప్రకాష్, బత్తుల రాజలింగం, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తునికి సమ్మయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, చందమల్ల బాబు, భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు వేల్పుల ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈశ్వరమ్మ యాదవ్‌ను దూషించిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

యాదవ సామాజిక వర్గానికి చెందిన ఈశ్వరమ్మ యాదవ్‌ను కులం పేరుతో దూషించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద బిసి జేఏసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసి జేఏసీ అధ్యక్షుడు సందేల వెంకన్న నాయకత్వం వహించారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ పాలక మండలి సభ్యురాలిగా నియమితులైన ఈశ్వరమ్మ యాదవ్ సన్మాన కార్యక్రమ ఫ్లెక్సీలో తన పేరు లేదని, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన శివచరణ్ రెడ్డి ఆమెను దుర్భాషలాడారు. ఈ ఘటనపై బీసీ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ధర్నాలో బిసి జేఏసీ అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్నా, బీసీలపై అగ్రకులాల ఆగడాలు తగ్గకపోగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులం పేరుతో దూషించిన శివచరణ్ రెడ్డిని ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. 60 శాతం పైగా జనాభా ఉన్న బీసీలు ఏకమైనప్పుడే ఇలాంటి అహంకార పూరిత చర్యలను అడ్డుకోగలమని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలు, పదవులకు అతీతంగా బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఐక్యంగా రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని, అప్పుడే సమాజంలో గౌరవం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వన్నాల శివాజీ, బిసి జేఏసీ కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, నాయకులు ఇప్పకాయల సాగర్, మావునూరి ప్రవీణ్ కుమార్, దేవసాని ప్రియదర్శిని, కొలిపాక క్రాంతి, అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ (స్వేరో), రామ్ సారయ్య, గడప రాజు, మేకల రవి, దొంత హరికిషన్, సొల్లు శంకర్, ఊదారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నాం

ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

రూ. 3 కోట్లతో బందంపల్లి మినీ ట్యాంక్ బండ్ పనుల పరిశీలన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బంధంపల్లి వద్ద ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 3 కోట్ల రూపాయలతో నిర్మించబోయే మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్, అధికారులతో కలిసి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు 3 కోట్ల నిధులతో బంధంపల్లి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తున్నామని చెప్పారు. పనులు జరిగే సమయంలో చెరువు కట్ట వద్ద మరింత సుందరంగా ఉండేందుకు తీగల వంతెన కూడా నిర్మాణం చేపడతామని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని, నాణ్యత



విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని గుత్తేదారునికి స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రజలకు రానున్న రోజుల్లోనే మినీ ట్యాంక్ బండ్ అందుబాటులోకి వస్తుందని, పట్టణాన్ని దశలవారీగా సుందరంగా తీర్చిదిద్దుతామని, చెరువు కట్ట అభివృద్ధికి అదనంగా నిధులు తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, స్థానిక కౌన్సిలర్ పురేళ్ళ శైలజా సుధాకర్, భూత గడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, ముత్యాల నరేష్, ఇరిగేషన్ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రతి ఓటరు ఫారం సమర్పించాలి

ఓదెల,ప్రభాతవార్త:



రాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. అలాగే భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తి చేసి బీఎల్‌వోలకు అందజేయాలని కోరారు.శుక్రవారం ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కొలనూర్ గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై పంటల మార్పిడిపై అవగాహన కల్పించి పంట పొలాలను సందర్శించారు రాష్ట్రంలో వర్షపాతం తక్కువగా నమోదవడంతో సాగునీటి నిల్వలు, భూగర్భ జలాలు తగ్గాయని పేర్కొంటూ, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల



సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించినట్లు తెలిపారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీ, సేకరణ చేపట్టాలని, ప్రతి ఓటరు ఫారాన్ని సక్రమంగా నింపి సమర్పించాలని సూచించారు.అనంతరం ఓదెల జడ్‌పీహెచ్ఎస్, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించి మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారుఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ వనజ, వ్యవసాయ, విద్యాశాఖల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు పల్లె కనకయ్య కనికి రెడ్డి సతీష్ ఉప సర్పంచులు సంపత్ రెడ్డి గోపతి శ్రీలత తో పాటు రైతులు ప్రజలు పాల్గొన్నారు

ప్రతి మనిషికి లైఫ్ ఇన్సూరెన్స్ అవసరం

కాల్వ శ్రీరాంపూర్ ,ప్రభాతవార్త:

ప్రతి మనిషికి లైఫ్ ఇన్సూ రెన్స్ అవసరమని మండల మాజీ అధ్యక్షుడు గోపగారపాల గౌడ్ అన్నారుఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన తారుపల్లి గ్రామానికి చెందిన సల్పాల బాలకృష్ణ కుటుంబానికి ఎస్బీఐ లైఫ్ ఇన్సూ రెన్స్ కొండంత అండగా నిలిచిందని బాలకృష్ణ పేరిట ఉన్న ఇన్సూ రెన్స్ పాలసీ క్లెయిమ్ కింద మంజూరైన రూ. 20,50,000/ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సర్పంచ్ బంగారి రమేష్ ఎస్బీఐ లైఫ్ సిబ్బందితో కలిసి మృతుడి భార్య విజయలక్ష్మికి శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ మాట్లాడుతూ.. మనిషి జీవితంలో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని, ఇలాంటి విపత్కర సమయాల్లో ఇన్సూ రెన్స్ పాలసీలు కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తాయని అన్నారు. బాలకృష్ణ కుటుంబానికి క్లెయిమ్ మొత్తం



సత్వరమే అందేలా కృషి చేసిన ఎస్బీఐ లైఫ్ హుజూరాబాద్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ నగదు మృతుడి భార్య, కుమార్తె భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ రక్షణ కోసం ఇన్సూ రెన్స్ పాలసీలు చేయించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్బీఐ లైఫ్ డివిజనల్ మేనేజర్ కొత్తపల్లి సతీష్, బిజినెస్ మేనేజర్ శ్రీరామోజు నాగేశ్వర్, లైఫ్ మిత్రలు అల్లంల రాజు, కొత్తగట్టు శ్రీనివాస్, మాదాసి రాజశేఖర్, ఉల్లి సురేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తాం

నియోజకవర్గ ఇంచార్జ్ సలేంద్ర కొమరయ్య యాదవ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామని తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ సలేంద్ర కొమరయ్య యాదవ్ అన్నారు. నూతనంగా తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా ఎన్నికైన సలేంద్ర కొమరయ్య యాదవ్‌ను పార్టీ శ్రేణులు గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ సలేంద్ర కొమరయ్య యాదవ్ మాట్లాడుతూ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పెద్దపల్లి నియోజకవర్గంలో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పని చేస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గ



వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ విస్తరణకు శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తనపై పూర్తి విశ్వాసం ఉంచి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల ఎల్లవేళలా రుణపడి ఉంటానన్నారు. తనతో పాటు నూతనంగా నియమితులైన మిగతా 22 నియోజకవర్గాల ఇంచార్జ్‌లకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధి కోసం నియోజకవర్గాలలో అందరం సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకులు బీ శంకరయ్యగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, బొంకూరి సుభాష్, కాల్వల తిరుపతి, చిట్టుమల్ల హన్మండ్లు, చిలుక ఆనంద్, గడ్డం వెంకటేష్, ఎంచర్ల స్వామి, పిల్లి శివ, పల్లె శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, రాజ్‌కుమార్ యాదవ్, విశ్వతేజు, కల్వల రవీందర్, రాజేందర్ పాల్గొన్నారు.



ఎన్టీపీసీ కార్మిక సంఘం కార్యాలయంలో కామ్రేడ్ నాగన్న సంతాప సభ

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ కార్మిక సంఘం కార్యాలయంలో శుక్రవారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షులు అమరుడు కామ్రేడ్ నాగన్న సంతాప సభ కరపత్రాన్ని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు చిలుక శంకర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ సాంస్కృతిక ఉద్యమంలో నాలుగు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించిన కామ్రేడ్ నాగన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జూలై 19, ఆదివారం ఉదయం 10 గంటలకు ఎన్టీపీసీ కార్మిక సంఘం కార్యాలయం వద్ద నిర్వహించే సంతాప సభకు కార్మికులు, ప్రజలు, కవులు, రచయితలు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి. బుచ్చన్న, పి. స్వామి, ఆర్. రాయమల్లు, పి. వెంకటస్వామి, చందు, డి. నర్సయ్య, చిరంజీవి, మహేందర్ పాల్గొన్నారు.

ఆరుతడి పంటలు సాగును చేపట్టాలి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లిమండలంలోని నాగులపల్లి, పెద్దాపూర్,అబ్బాపూర్, కొనరావుపేట్,వడ్కపూర్,బాలరాజ్ పల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం మీద అవగాహన సదస్సులు నిర్వహించారు.సదస్సులో భాగంగా పెద్దాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఏవో టి. ప్రత్యూష మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఎల్ నినో వల్ల కలిగే వాతావరణ మార్పులను అంచనా వేస్తూ, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ముఖ్యంగా నీటి వనరుల లభ్యత తక్కువగా ఉన్నందున,రైతులు ఆరుతడి పంటల సాగును చేపట్టడం వల్ల పెట్టుబడి భారం తగ్గి,ఆశించిన దిగుబడులు పొందవచ్చని వివరించారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటి అవసరమున్న ఆరుతడి పంటలను ఎంచుకోవాలని సూచించారు.సాగునీటిని వృధా చేయకుండా,అందుబాటులో ఉన్న నీటి వనరులను సక్రమంగా నిర్వహించుకోవాలని మిషన్ భగీరథ,ఇరిగేషన్ ఏఈలు రైతులకు పిలుపునిచ్చారు.ఈ అవగాహన సదస్సులో ఏవో టి.ప్రత్యూష,ఇరిగేషన్ ఏఈ శ్రీధర్,ఇరిగేషన్ ఏఈ అమరజీవి,పెద్దపూర్ గ్రామ సర్పంచ్ తోగరు శ్రీనివాస్,ఉపసర్పంచ్ జె కె యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు,ఏఈఓ లు శ్రీవాణి,కిరణ్మయి,రాకేష్ రైతులు పాల్గొన్నారు.

స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు, స్వీట్లు పంపిణీ

ఓదెల,ప్రభాతవార్త: ఎన్ఎస్‌యూఐ పెద్దపల్లి జిల్లా నాయకుడు ఓదెల మండల కేంద్రానికి చెందిన మార్క సతీష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల ఆశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆశ్రమంలోని వారికి పండ్లు, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహేందర్, విలాస్ గౌడ్, సాయినిఖిల్, రాజు తదితరులు పాల్గొని మార్క సతీష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు అన్నారు



చొప్పదండి వార్త

అంజన్న దీవెనలతో పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి

కొండగట్టుకు జన సేన

శ్రేణుల పాదయాత్ర

అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

మల్యాల / ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కుడి భుజానికి ఇటీవల ముంబైలో కుడి భుజానికి జరిగిన శస్త్ర చికిత్స విజయవంతం కావడం తో జనసేన చొప్పదండి నియోజకవర్గం సీనియర్ నాయకులు మొగిలిపాలెం రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ శ్రేణులు కొండగట్టుకు పాదయాత్ర చేపట్టి శ్రీ స్వామివారి సన్నిధిలో మొక్కలు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఆలయంలో పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకొని ఇకపై ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా రెట్టింపు స్థాయిలో ఆరోగ్యం ఉత్సాహం తో ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టేందుకు శ్రీ స్వామి వారి దీవెనలు బలం చేకూరాలని వేడుకున్నారు, అనంతరం సీనియర్ నాయకులు రమేష్ మాట్లాడుతూ, నేడు దేశ రాజకీయ నాయకుల్లో ప్రజా క్షేమాన్ని కోరే ఏకైక ప్రజా సేవకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని, కొండగట్టు ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం పవన్ కళ్యాణ్ 36 కోట్ల నిధులు టి.టి.డి ట్రస్ట్ నుండి విడుదల చేయించి ఏ నాయకుడు చేయనటువంటి బృహత్ కార్యక్రమానికి పునాది వేశారన్నారు, కార్యక్రమంలో మల్యాలమండల నాయకులు దూడం శ్రీనాథ్ కనకట్ల శ్రీనివాస్ , కొలగాని వెంకటేష్, కంటె అనిల్, కోను శ్రీకాంత్ ,వెంకటేష్ గంగాధర, రామడుగు మండల నాయకులు తడగొండ నర్సింగ్ ,గొంటి సంజీవ్, వడ్లురి శ్రీనివాస్, బైరి కార్తీక్ ,రుద్రవేణి గోపాల్ , కోరుట్ల నియోజకవర్గ సీనియర్ నాయకులు అడ్లగట్ట సురేష్, సాయికృష్ణ పాల్గొన్నారు.

అంజన్న ఆలయంలో ఖాళీ పోస్టులలో అభ్యర్థుల నియామకాలు

మల్యాల/ ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ పరిధిలో ఖాళీగా ఉన్న 6 రకాల పోస్టుల భర్తీ కి గత మే నెల 18న నిర్వహించిన అర్హత పరీక్ష ఆధారంగా ఎంపిక చేయడం జరిగిందని కొండగట్టు ఆలయ ఈవో అంజనా రెడ్డి తెలిపారు, ఈ మేర కు ఆలయంలో 4 అర్చక ,1 డోలు,1 సన్నాయి పోస్టులకు గాను అర్చక పోస్టులలో తిరునగరి ఆకాష్ మనోజ్, వకుళాభరణం అరుణ్ కుమార్, ఆశ్రిత్ తిరుక్కోవల, తిరుక్కోవల అజయ్ ప్రసాద్ డోలు పోస్టుకు మంగలి సుదర్శన్ బాబు, సన్నాయి పోస్టుకు తిరుమల వెంకట అశోక్ ఎంపికైనట్లు ఈ మేరకు శుక్రవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, కమీషనర్ హనుమంతరావు ఆధ్వర్యంలో అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు,

నిరుపేద యువకుడికి 5 లక్షల ఎల్ఓసి మంజూరి

నిమ్స్ కు స్వయంగా వెళ్లిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశాలు

చొప్పదండి,ప్రభాతవార్త:



నియోజకవర్గ పరిధిలోని గంగాధర గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు ఊరడి సాయికుమార్ ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లి మెరుగైన వైద్యం చేయించుకోలేని స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా విషయాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధితుడికి ఐదు లక్షల రూపాయల ఎల్ఓసిని మంజూరి చేయించారు. అంతేకాకుండా శుక్రవారం స్వయంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న సాయికుమార్ పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఆపదలో ఉన్న నిరుపేద యువకుడు కుటుంబాన్ని ఆదుకొని అండగా నిలిచిన చొప్పదండి ఎమ్మెల్యే ను నియోజకవర్గ ప్రజలు అభినందించారు.

సామాజిక సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుంది

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి

విరాళం అందజేసిన తూడి లచ్చన్న

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణం లో శివకేశవ ఆలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి శుక్రవారం ప్రముఖ సామాజికవేత్త తూడి లచ్చన్న 10,000 పదివేల రూపాయలు విరాళంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా లచ్చన్న మాట్లాడుతూ సామాజిక సేవ చేయడంలోనే సంతృప్తి ఉంటుందని, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి చేతనందించేందుకు తాను ముందుకు సాగుతున్నానని లచ్చన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ట్రస్టు బోర్డు మెంబర్స్ పిట్టల రాజు, పిట్టల సత్యం, పిట్టల లక్ష్మయ్య, చుంచు నర్సయ్య, పిట్టల చంద్రయ్య, పిట్టల కనుకయ్య, పిట్టల శ్రీనివాస్, పిట్టల కొమురయ్య, పిట్టల కనకరాజు, పిట్టల లాలూప్రసాద్,పిట్టల నరేష్, కళ్యాణపు శ్రీనివాస్, మావురపు మహేష్ లు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా చెస్ చాంపియన్‌కు ఆకుల శౌర్య

అభినందించిన చైర్మన్ శ్రీపాల్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేష్ కుమారుడు ఆకుల శౌర్య ఆల్ ఇండియా చెస్ ఛాంపియన్ పోటీలకు ఎంపికయ్యాడు. ఆల్ ఇండియా 4వ చెస్ ఛాంపియన్ జూనియర్ అకాడమీ అండర్ 12 ఇయర్స్ టోర్నమెంట్కు ఎంపికైన చొప్పదండి సిద్ధార్థ స్కూల్ 6వ క్లాస్ చదువుతున్నటువంటి కొలిమికుంట గ్రామానికి చెందిన ఆకుల శౌర్య తేదీ 18 19 రెండు రోజులపాటు జరిగే ఈ ఆల్ ఇండియా టోర్నమెంటు కరీంనగర్ వీ కన్వెన్షన్ లో జరిగే పోటీల్లో శౌర్య పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా సిద్ధార్థ స్కూల్ చైర్మన్ శ్రీపాల్ రెడ్డి ఆకుల శౌర్యను అభినందించారు.

భూభారతి-భూసర్వేకు ప్రజలు సహకరించాలి

భూముల హద్దులు ఖచ్చితంగా చూపించాలి:

సర్పంచ్ సుప్రియ హరీష్ రెడ్డి

భీమారం, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి-భూసర్వే కార్యక్రమాన్ని ప్రతి రైతు, భూ యజమాని విజయవంతం చేయాలని లింగంపేట గ్రామ సర్పంచ్ శ్రీమతి సుప్రియ హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. భీమారం మండలంలోని లింగంపేట గ్రామంలో శుక్రవారం భూభారతి-భూసర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, భూసర్వే సమయంలో రైతులు తమ భూముల హద్దులను స్పష్టంగా చూపించి అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సర్వే ద్వారా భూ రికార్డులు ఖచ్చితంగా నమోదు కావడంతో పాటు, భవిష్యత్తులో తలెత్తే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. అనంతరం అధికారులు భూసర్వే ప్రక్రియపై రైతులకు వివరించారు. భూములకు సంబంధించిన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని, సర్వే సమయంలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించడం ద్వారా భూ రికార్డులు పారదర్శకంగా నమోదవుతాయని, రైతుల హక్కులు మరింత భద్రంగా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వరంధన్, సర్వేయర్ రమేష్, ఆర్ఐ కిరణ్ కుమార్, జీపీఓ నరేష్, గ్రామ కార్యదర్శి ప్రేమలత, ఉపసర్పంచ్ సుమలత రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు మనోజ్, రంజిత్, మహేష్, నరేష్, లోకేష్, సౌజన్య అజయ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో

34వ హైదరాబాద్ క్లస్టర్ స్థాయి బాల్ గేమ్స్ ఘన ప్రారంభం

చొప్పదండి,ప్రభాతవార్త:

పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయం చొప్పదండిలో నిర్వహిస్తున్న 34వ హైదరాబాద్ క్లస్టర్ స్థాయి బాల్ గేమ్స్ పోటీలను శుక్రవారం చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ పోటీలలో ఆదిలాబాద్, కరీంనగర్, కామారెడ్డి, నాగర్కర్నూల్, సిద్ధిపేట, రంగారెడ్డి, వరంగల్, నల్గొండ, జగిత్యాల జిల్లాలకు చెందిన జవహర్ నవోదయ విద్యాలయాల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్14, అండర్17, అండర్19 విభాగాల్లో వాలీబాల్, బాస్కెట్బాల్, హ్యాండ్బాల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి వడ్లూరి సరిత శ్రీనివాస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని, విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి దేశానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం చైర్ పర్సన్ సంకల్ప్ స్కిల్ ల్యాబ్, మ్యాథ్స్ పార్క్, అలాగే జాతీయ నాయకులు, ప్రముఖ శాస్త్రవేత్తల విగ్రహాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, వివిధ జవహర్ నవోదయ విద్యాలయాల నుంచి వచ్చిన విద్యార్థులు, ఎస్కార్ట్ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు

గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ.25వేల పోత్సాహక నగదు

- ఎస్పీ మహేష్ బిగితే - రోడ్డు భద్రతపై అవగాహన

వేములవాడ, ప్రభాతవార్త:



ఇటీవలి కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం నిర్లక్ష్యంగా వాహనాలు నడపటం, హెల్మెట్ ధరించకపోవడం, సీట్‌బెల్ట్ ఉపయోగించకపోవడమేనని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణ పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు, వాహనదారులకు, ప్రజాప్రతినిధులకు నాంపల్లి వద్ద గల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బిగితే మాట్లాడుతూ జిల్లాలో జనవరి నుంచి ప్రతి నెల అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలకు 80శాతం ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ స్పీడ్స్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపటం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మైనర్ డ్రైవింగ్ అని అన్నారు. ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం పోలీసుల కోసం కాదని, స్వీయ రక్షణతోపాటు కుటుంబ సభ్యుల భద్రత కోసం తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ప్రతి వాహనదారునిపై ఉందన్నారు. ప్రధాన రహదారుల వెంబడి ఉన్న చెట్లకు రేడియం స్టికర్స్ ఏర్పాటు చేయడం, తరుచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో రబ్బర్ స్టిప్ ్స, ఇసుక డ్రంబులు, బారీ కేడ్స్, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి, పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రమాదంలో గాయపడిన వారిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్చిన వారికి ప్రభుత్వం రూ. 25వేల ప్రోత్సాహక నగదు అందజేస్తోందన్నారు. అనంతరం ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, నాంపల్లి నుంచి అనుపురం గ్రామం వరకు ప్రధాన రహదారి వెంబడి ఉన్న చెట ్లకు రాత్రి సమయంలో వాహనదారులకు మూలమలుపులు స్పష్టంగా కనిపించేలా రేడియం స్టికర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, రవీందర్, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గంధంతో ఇబ్బందులు కాలనీ వాసుల వేడుకోలు



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కొద్దిరోజులుగా మురికి కాల్వలో చెత్త చేదారం చేరి దుర్గంధం వెదజల్లుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కోన రావుపేట మండలం కనగర్తిలోని మూడో వార్డులో మురికికాలువతో చెత్తా చెదారాన్ని తొలగించకపోవడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు.గ్రామంలోని మూడో వార్డులో ఉన్న మురికికాలువలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయని,నీరు ని ల్వఉండడంతో దుర్గంధం వ్యాపిస్తోందన్నారు. స్థానిక పాలకులకు తెలిపినా వారినుంచి సరైన రీతిలో స్పందన రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురికికాలువను శుభ్రపరిచి దుర్వాసన రాకుండా చూడాలని కాలనీవాసులు కొల్లూరి వికాస్, పోగుల లచ్చిరెడ్డి, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, ఎల్లె రవీందర్ రెడ్డి లు అధికారులను కోరుతున్నారు.

గోరింటాకుతో రోగాలు దూరం

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఆషాడమాసం సందర్భంగా శుక్రవారం పాఠశాలలోని మొత్తం విద్యార్థినిలకు గోరింటాకు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు



మాట్లాడుతూ.. మన భారతదేశ సంప్రదాయమైన ఈ ఆషాడమాసంలో గోరింటాకు చేతులకు, కాళ్లకు పెట్టుకోవడం వల్ల జూన్, జూలై మాసంలో వచ్చే వాతావరణ మార్పులకు మానవ శరీరంలో వచ్చే మార్పులకు సమతుల్యంగా ఉంచడానికి, క్రిమికీటకాల నుండి రక్షణ పొందడానికి ఈ గోరింటాకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, పాఠశా లడైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వర్షాలు కురువాలని కప్పతల్లి



ఆరుద్రంగి ప్రభాత వార్త :

వర్షాలు సంమృద్ధిగా కురుపించు దేవుడా అని వేడుకుంటూ రుద్రంగి మండల కేంద్రంలో ఆదర్శయూత్ ఆధ్వర్యంలో యువకులు శుక్రవారం కప్పతల్లి ఆట నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కప్పలను సంచిలో ఉంచి సంచిని రోకలికి తగిలించి డప్పుచప్పుల్లతో గ్రామంలో ఇంటింటికి తిరిగారు. ఇం డ్లవద్దకు వచ్చిన వారికి గ్రామస్తులు బిందెలతో నీళ్లు పోస్తు వరుణుడు కరుణించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు చిరుజల్లులే తప్ప భారీ వర్షాలు కురవడం లేదని, కప్పతల్లి ఆట నిర్వహించి వరుణాదేవుడిని పూజిస్తే వర్షాలు కురిస్తాయని ప్రజల నమ్మకమ న్నారు. వర్షాలు కురువాలని, పంటలు పండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శయూత్ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

పంతుళ్ల మధ్య వాగిద్వాదం పోలీసులకు ఫిర్యాదు విచారణ చేపట్టిన ఎస్సై

చందుర్తి / ప్రభాతవార్త

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దవలసిన ఉపాధ్యాయులే కయ్యానికి కాలు దువ్వడం, చివరికి ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్లడం విమర్శలకు తావిస్తోంది. సీనియర్‌ని కాదని జూనియర్ కి బాధ్యతలు అప్పగిస్తున్నారని ఏడాదికాలంగా ఉపాధ్యాయుల మధ్య నెలకొన్న వివాదం చిలికి చిలికి గాలి వానల మారి చివరకు గలాటకు దారితీసింది. బండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆనంద రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయుడు రామచంద్ర మధ్య నెలకొన్న వివాదం శుక్రవారం తారస్థాయికి చేరింది. ఉపాధ్యాయ హాజరు నమోదు(సంతకం) విషయంలో కొద్ది రోజులుగా వివాదం తలెత్తడంతో సీనియర్ ఉపాధ్యాయుడు రామ చంద్రం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.పాఠశాలలో ఉపాధ్యాయ హాజ రు నమోదులో సంతకం చేసేందుకు వచ్చిన తనను ప్రధానో పాధ్యాయుడు ఆనంద రెడ్డి అడ్డుకోవడంతో ప్రశ్నించిన తనపై దాడికి యత్నించాడని వాపోయారు. దీంతో ఒకరిపై ఒకరు చేయి చేసుకోవడంతో ఘర్షణ వాతా వరణం నెలకొంది. ఇరు వర్గాల ఫిర్యాదుతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రమేష్ విచారణ చేపట్టారు. ఎస్సై రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు చెప్పవలసిన ఉపాధ్యాయులు మంచి ప్రవర్తనలతో ఉండాలని ఇలాంటి ఘటన పాల్పడితే సమాజం తలదించుకునే పరిస్థితి ఉంటుం దన్నారు, మళ్లీ ఇలాంటి ఘటనకు పాల్పడితే ఇరువురిని బైండోవర్ చేస్తామని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు, శుక్రవారం పాఠశాలలో జరిగిన సంఘటన విషయాన్ని ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఏది ఏమైనా పాఠశాలలో ఉపాధ్యాయులు గలాటకు దిగడం ఆశ్చర్యపరుస్తుంది.

వేములవాడ వార్త

వేములవాడ ప్రజలను చల్లంగా చూడాలి



వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ ప్రజలను చల్లంగా చూడాలని శ్రీ మత్తడి పోచమ్మ తల్లిని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి వేడుకున్నారు. వేములవాడలో మున్నూరు కాపు సంఘం (తూర్పు) బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ వేడుకల్లో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

వేములవాడ, ప్రభాతవార్త:

అమ్మవారి కటాక్షంతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేడుకున్నారు. ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని శ్రీ చెన్న కేశవ మత్తడిపోచమ్మ అమ్మవారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య స్వాగతం పలికి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, వర్షాలు కురిసి రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మనోహర్ రెడ్డి

..రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన రైతు బోయిని బక్కయ్య ప్రమాదవశాత్తు మరణించగా బోయిని బక్కయ్య కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బోయిని బక్క య్యమృతికి గల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పులూటి గణేష్, చెప్యాల గణేష్, గొల్లెం నర్సింగ్, దయ్యాల నారాయణ, కొడగంటి శ్యామ్, గెంటే ప్రశాంత్, బోయిని

ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలి

మంథని ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలం, ఉపాధి, వైద్యం, పెన్షన్‌తో కూడిన సమగ్ర సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మంథని నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా ఉన్న అమరుల జ్యోతి వద్ద కేకే కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమకారులతో సంప్రదింపుల ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల జిల్లాల ఉద్యమకారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేకే కమిటీ సభ్యులు కేకే, ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు. మంథనికి చెందిన ఉద్యమకారులు



తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమిటీ ముందు హాజరై పలు సూచనలు చేశారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని వారు కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు 25 వేల రూపాయల పెన్షన్, 1000 కోట్ల రూపాయలతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత వైద్యం, ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల్లో 20 వాటా కల్పించాలని, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వంటి సంక్షేమ పథకాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారులకు శాశ్వత సామాజిక భద్రత కల్పించాలని, ఈ ప్రక్రియలో కాలయాపన చేయకుండా సత్వర న్యాయం చేయాలని కమిటీ ముందు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి ఎక్కేటి అనంతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల గట్టయ్య, ఉద్యమకారులు దేవళ్ళ విజయ్ కుమార్, కంకణాల తిరుపతిరెడ్డి, మట్ట రాజయ్య, పంతకాని రవి, పోరెడ్డి వెంకటరెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు

న్యాక్ స్కిల్ డెవలెప్ మెంట్ సెంటర్ భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు

మంథని ప్రభాతవార్త:

మంథని నియోజకవర్గ కేంద్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (ఎన్ఏసీ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేంద్ర భవన నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు రవాణా, రోడ్లు, భవనాల (టీఆర్ బీ) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నిర్మాణ రంగానికి అవసరమైన అత్యుత్తమ మానవ వనరుల్ని తీర్చిదిద్దడంలో ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుంది. నిర్మాణ రంగంలో వస్తున్న



ఆధునిక సాంకేతికతను యువత అందిపుచ్చుకునేలా అంతర్జాతీయ స్థాయి నైపుణ్య శిక్షణ ఇక్కడ లభించనుంది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక కోర్సుల ద్వారా శిక్షణార్థులకు స్వయం ఉపాధితో పాటు ప్రముఖ దేశీయ, అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ఈ ప్రతిష్టాత్మక న్యాక్ సెంటర్ ను మంథనికి కేటాయించడంపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మాణ రంగంలో ఉత్తర తెలంగాణ యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణను అందించడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను కల్పించేలా ఈ కేంద్రం వారధిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కల్వచర్ల జీపీ రికార్డులు తరలించే యత్నం అడ్డుకున్న సర్పంచ్

. రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయానికి చెందిన కీలక రికార్డులను అక్రమంగా గ్రామ కార్యదర్శి తరలించే ప్రయత్నం చేశారని, ఆ యత్నాన్ని తాను అడ్డుకున్నానని గ్రామ సర్పంచ్ రెండ్ల శారద కుమారస్వామి తెలిపారు .శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ విషయాలను వెల్లడించారు. గ్రామ కార్యదర్శి శ్రీధర్ గ్రామ పంచాయతీ చట్టాలు, నిబంధనలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆమె విమర్శించారు. గ్రామ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆమోదించిన తీర్మానాలను అమలు చేయకుండా, నిబంధనలకు



విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటూ గ్రామ పాలనను గందరగోళానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. తన అనుమతి లేకుండానే గ్రామంలో గోడలు, ఇళ్ల కూల్చివేత చర్యలకు సిద్ధమవుతూ ప్రజల ఎదుట తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి మార్పు రాలేదని, నిబంధనల ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై పాలకవర్గంతో చర్చించకుండా కేవలం ఎంపీవో ఆదేశాల మేరకే కార్యదర్శి పనిచేయడం సరికాదన్నారు. ఎంపీవో సైతం ప్రోటోకాల్‌ను పాటించకుండా సర్పంచ్‌కు కేటాయించిన కుర్చీలో కూర్చోవడం ద్వారా తన హోదాకు అవమానం కలిగించారని ఆరోపించారు. మహిళా ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం కల్పించేలా అధికారులు వ్యవహరించాలని, గ్రామ పంచాయతీ పరిపాలనలో చోటుచేసుకున్న పరిణామాలపై జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ శారద కుమారస్వామి కోరారు.

తాడిచర్ల2 బ్లాక్ సాధన విజయోత్సవాలు

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి సంస్థకు కేటాయించిన ప్రతిష్టాత్మ కమైన తాడిచర్ల2 బ్లాక్ సాధన విజయోత్స వాలలో భాగంగా శుక్రవారం రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కార్యాలయం మరియు ఓసిపి టు, ఏ ఎల్ పి గనిపైన సాధన విజయోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు రామగుండం3 ఏరియా జనరల్ మేనే జర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థకు తాడిచర్ల2 బ్లాక్ ను కేటాయించడం వలన భవిష్యత్తు అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తుందని, ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా భద్రతతో నిర్దేశించిన ఉత్పత్తి



లక్ష్యాలను సాధిస్తూ, వినియోగదారునికి నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తూ, మరిన్ని విజయాలను సాధించాలన్నారు. ఈ ప్రాజెక్టును సంస్థకు కేటాయించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, సింగరేణి సంస్థ ఉన్నత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం తాడిచర్ల2 బ్లాక్ సాధన పై రూపొందించిన కరపత్రాల తో పాటు ఉద్యోగులకు మిఠాయిలను పంపిణీ చేసి అందరితో కలిసి విజయోత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, ప్రాజెక్టు ఇన్చార్జి ఆఫీసర్, బండి సత్యనారాయణ, మేనేజర్ పెంచలయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్,, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, అధికారుల సంఘం అధ్యక్షులు కోల శ్రీనివాస్, ఎస్వో టుజియం యం. రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ ఏ. ఉదయ భాస్కర్, మేనేజర్ భరత్ కుమార్,ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సాయి కృష్ణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ రాజేశం, ఫిట్ సెక్రటరీలు గంగాధర్, కొమురయ్య, పోశం, రామిండ్ల మనోహర్, లతోపాటు వివిధ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మంథని వార్త



వేగవంతంగా రోడ్డు విస్తరణ పనులు

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో,శుక్రవారం కూల్చివేత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల నహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మంథనిని ఆదర్శ (మోడల్) పట్టణంగా తీర్చిదిద్దేందుకు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బ్రిడ్జి సమీపం నుంచి బస్ డిపో వరకు, అలాగే బస్ డిపో నుంచి పోచమ్మవాడ లింక్ రోడ్డు వరకు ప్రజల రాకపోకలకు అనుకూలంగా 90 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ పనుల విజయవంతమైన అమలుకు స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలందరూ అందే విధంగా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ప్రజాప్రతినిధులు జంబోజు సమ్మయ్య, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

రామగిరి ప్రభాతవార్త

ఎల్ నినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ, అరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రామగిరి మండలం కల్వచర్ల, లొంకకేసారం, బుధవారంపేట ,గ్రామాలలో ఎల్ నీ నో పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్నినో ప్రభావంతో వర్షపాత నమోదు తగ్గడం జరిగింది. అందువల్ల ఆరుతడి పంటలు సాగు చేయాలని తెలిపారు. అదేవిధంగా గత సంవత్సరంతో పోల్చుకుంటే ప్రస్తుత సంవత్సరం ఈనెల భూగర్భ జలాలు సుమారుగా ఒకటిన్నర నుండి రెండు మీటర్ల వరకు తగ్గిపోవడం జరిగింది, దీని ప్రభావం బోర్లు, బావులు ద్వారా వ్యవసాయం చేసే వరి పంటపై తీవ్రమైన ప్రభావం చూపుతుందనీ, ప్రాజెక్టులు చెరువులు కుంటలు నిండకపోవడం ద్వారా కాలువల ద్వారా నీరు అందే అవకాశాలు తగ్గిపోతాయనీ, అదేవిధంగా జలవిద్యుత్ శక్తి ద్వారా ఉత్పత్తి అయ్యే పవర్ సప్లై తగ్గే అవకాశం కలదని,కావున రైతులు పై విషయాలను గమనించి నీటి అవసరాలు తక్కువగా ఉండే అటువంటి ఆరుతడి పంటలను పండించాలనీ అదేవిధంగా ఉద్యానవన పంటలైనటువంటి కూరగాయలు ఆయిల్ ఫామ్ పంటలను ప్రత్యామ్నాయ పంటలుగాసాగు చేసుకోవాలి అని తెలిపారు వరికి బదులుగా నీటి అవసరం తక్కువగా ఉండే అపరాలు, ఇతర ఆరుతడి పంటలు, ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సర్పంచులు రెండ్ల శారద, వీరగోని రమాదేవి, కన్నూరి రవీందర్, సహకార సంఘ డైరెక్టర్ సైండ్ల సత్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు అరవింద్ రమేష్ ,రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు కంపాక్స్ బాక్స్ లు పంపిణీ

రామగిరి ప్రభాతవార్త

చందనాపూర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు మరియు, కంపాక్స్ బాక్సులు వేరువేరుగా శుక్రవారం పంపిణీ చేశారు. చింతకింది కృష్ణ రజిని కూతురు శ్రీనిధి, మరియు దీటి శ్రీనివాస్ (ప్రభుత్వ ఉపాధ్యాయుడు) సరిత కొడుకు రాహుల్ యొక్క జన్మదిన సందర్భంగా చందనాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ కంపాస్ బాక్స్, స్వీట్ ఈ సందర్భంగా పంపిణీ చేశారు. మండల విద్యాధికారి కొమురయ్య చందనా పూర్ పీజీహెచ్ఎం లక్ష్మి ,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రాచర్ల శ్రీనివాస్ లైన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ప్రెసిడెంట్ కిషోర్, చింతకింది విశ్వనాథం, విజయ పాల్గొన్నారు. జూల నవీన్ వారి తమ్ముడు ప్రవీణ్ జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 80 ప్లేట్లను అందించడం జరిగింది. ఈ సేవాభావం కలిగి ఉండడం చాలా గొప్ప విషయం విద్యార్థులపై ప్రేమ, అనురాగం ప్రభుత్వ పాఠశాలపై ఉండడం చాలా హర్షించదగ్గ విషయమని పాఠశాల బృందం తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగుల నిరసన

గొల్లపల్లి, జూలై 17 (ప్రభాతవార్త):



యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జగిత్యాల జిల్లా గొల్లపల్లి సబ్‌డివిజన్ పరిధిలో తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు శుక్రవారం నిరసన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, విద్యుత్ రంగ ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగుల భద్రత దెబ్బతినడంతో పాటు రైతులు, సామాన్య ప్రజలు, చిన్న పరిశ్రమలపై అదనపు ఆర్థిక భారం పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రభుత్వ విద్యుత్ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణ చర్యలు చేపట్టడం సమంజసం కాదని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వరుణ్ కుమార్, ప్రసాద్, వెంకట రమణ, రవి శంకర్, ప్రకాష్, ట్రాన్స్‌కో ఏడీఈ, ఏఈతో పాటు గొల్లపల్లి సబ్‌డివిజన్‌కు చెందిన విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



చందుర్తి / ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చందుర్తి సీఐ రవీందర్ అన్నారు, చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోనరావుపేట మండలం భావుసాయిపేట గ్రామానికి చెందిన వడ్నాల రాజు అనే బాలుడు మృతి మృతి చెందడంతో పాటు మరో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన స్థలాన్ని సిఐ రవీందర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ మైనర్ బాలులు ద్విచక్ర వాహనాలు నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు, ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు, ప్రమాదం జరిగిన తీరును పూర్తిస్థాయిలో పరిశీలించారు, ఈ కార్యక్రమంలో చందుర్తి ఎస్సై రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు



ముత్తారం, ప్రభాతవార్త:

మండలంలోని హరిపురంలో గ్రామ దేవతలకు గ్రామస్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని వేడుకుంటూ గ్రామ దేవతల విగ్రహాలకు నీళ్లతో అభిషేకాలు చేపట్టి, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి, మాజీ సర్పంచ్ వేల్పురి సంపత్ రావు, వార్డు సభ్యులు ఏగుర్ల జ్యోతి రాజు, యార సునిత రాజిరెడ్డి, అడ్డూరి మోహన్, గ్రామస్తులు చేనవేన సతీష్, తాడురి మల్లయ్య, మెంగని రవి, చిట్టెం పెళ్లి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాల సంఘాల జేఏసీ మండల కన్వీనర్‌గా రమేష్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

టీఎస్ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ గొల్లపల్లి మండల కన్వీనర్‌గా మండలంలోని రాఘవపట్నం గ్రామానికి చెందిన కడారి రమేష్ నియమితులయ్యారు. శుక్రవారం రాష్ట్ర మాల జేఏసీ అధ్యక్షులు మండల భాస్కర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, తనను మండల కన్వీనర్‌గా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర, జిల్లా, మండల మాల సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మాల సంఘం బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. సమాజ అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలందిస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల మాల సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు కడారి రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో మాల సంఘం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

ఆరుతడి పంటలు వేసుకోవాలి



ముత్తారం, ప్రభాతవార్త:

రైతులు స్వల్పకాలిక వరి రకాలు ఆరుతడి పంటలు వేసుకోవాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష సూచించారు. ముత్తారం మండలంలోని ఒడెడ్, లక్కారం, మైదంబండ, ఖమ్మంపల్లి, ఇప్పలపల్లి, జిల్లెలపల్లి గ్రామపంచాయతీలలో ఎల్నినో ప్రభావం, పంట మార్పిడి, ఆరుతడి పంటల గురించి రైతులకు అవగాహన కల్పించినట్లు ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025 జూలైతో పోలిస్తే ప్రస్తుతం భూగర్భ జలాలు 1.5 మీటర్ల వరకు పడిపోయాయని, వర్షాలు లేకపోవడం వల్ల జలాశయాలలో సగం నీరు మాత్రమే ఉందన్నారు. ఎల్నినో ప్రభావం వల్ల జులై, ఆగస్టు నెలలలో వర్షాలు బలహీనంగా లేదా అసమానంగా పడే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులు నీటి ఎద్దడిని తట్టుకునేందుకు స్వల్పకాలిక వరి రకాలతో పాటు కందులు, పెసలు, మినుములు, నువ్వులు, జొన్న, సజ్జలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, వార్డు సభ్యులు, ఎస్ఆర్ఎస్పీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు కే. మనీషా, బి. శశిధర్, ఎస్. శ్రీలేఖ, రైతులు పాల్గొన్నారు.

ఇసుక తీయనియ్యం..! మామిడిపల్లిలో ఇసుక లీచును అడ్డుకున్న రైతులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

భూగర్భజాలాలు అడుగంటిపోయి బోరు, వ్యవసాయబావులు నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే, ఇసుక తరలిస్తే మరింత జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని ఇసుక రిచ్ లో రైతులు అడ్డుకున్న ఘటన మామిడిపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ేగ్రామ శివారు మూలవాగులో అధికారులు తిస్కరించిన ఏర్పాటు చేసి వారంలో మూడు రోజులు వందల ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్నారని అన్నారు. ఇప్పటికే మూలవాగుపై ఆధారపడి ఉన్న వ్యవసాయ బావులు బోర్లలో భూగర్భ జలాలు పూర్తిస్థాయి లో అడుగంటి పోయి, వరి నార్లు వేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తోడు అధికారులు వారానికి మూడు రోజులు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ట్రాక్టర్ల ద్వారా ఇసుకనులు తరలించడం ద్వారా మరింత భూగర్భజలాలు అడుగంటి తాగు సాగునీరుకు ఇబ్బంది తల్లితే ప్రమాదం ఉందన్నారు.ఇసుకరించినట్టుకొని ట్రాక్టర్లను వెలగొట్టడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులనునచ్చజెప్పి ప్రయత్నం చేసినప్పటికీ శాంతించకపోవడంతో అధికారులు ట్రాక్టర్ యజమానులు వెనుగు దిరిగారు. ఎట్టి పరిస్థితుల్లో తమ గ్రామం నుండి ఇసుకను తరలించే ప్రసక్తే లేదని రైతులు బిస్మించుకున్నారు.

పోచమ్మ చల్లంగా చూడమ్మా..!

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

పోచమ్మ తల్లి చల్లంగా చూసి, సంవృద్ధిగా వర్షాలు కురిసి పాడి, పంటలు కాపడాలంటూ మహిళాలు ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం కొలనూర్ గ్రామంలో పోచమ్మ బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. భావనరుషి పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మకు నైవేద్యంగా సమర్పించారు. వర్షాలు కురియాలని వేడుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు సమర్పించుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గాజు లరాజేశం,ఉపాధ్యక్షుడు సుదర్శన్, గౌరవాధ్యక్షుడు గాజులసత్యనారాయణ, సభ్యులు గాజుల హరి, రవీందర్, రమేశ్, మధురా లలక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

నృసింహాలయ ఆదాయం రూ.1.37 లక్షలు.

ధర్మపురి,ప్రభాతవార్త.

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి శుక్రవారం రూ.1.37,966 ఆదాయం సమకూరింది.టికెట్ల ద్వారా రూ.51,966 లభించగా ప్రసాదాల ద్వారా రూ 27,500,అన్నదానం విరాళాల ద్వారా రూ.58,510 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈఒ శ్రీనివాస్ తెలిపారు.

బాధితురాలి వైద్యానికి రూ.30 వేలు ఆర్థిక సాయం



. ధర్మపురి,ప్రభాతవార్త.

నేరెళ్ళ గ్రామానికి చెందిన పారిపెల్లి పూర్ణిమ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా,గ్రామ సర్పంచ్ బాలగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు,గ్రామానికి చెందిన యువకులు శుక్రవారం రూ.30 వేలు అర్థక సాయం అందించారు. బాలగౌడ్ తన వంతు గా రూ.5 వేలు సాయం అందిస్తూ, కాంగ్రెస్ కార్యకర్తలతో పూర్ణిమ సమస్యను వివరించి సాయం అందించాలని కోరాడు. దాంతో వారు స్పందించి మరో రూ.25 వేలు పోగుచేశారు. అనంతరం బాధితురాలి సోదరుడైన హరీష్ కు రూ.30 వేలను అందించారు.ఆపదలో ఉన్న మహిళకు సాయం చేయడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని వారిని అభినందించారు.

ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా కంది, పెసర, మినుము వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి ఓ. శ్రీకాంత్ సూచించారు. నాబార్డ్ 45వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజారాంపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ దిలీప్ చంద్ర మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, వ్యవసాయ రంగ అభివృద్ధిలో నాబార్డ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా సమిష్టి వ్యవసాయం, మార్కెటింగ్‌తో రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. సహజ వ్యవసాయం, భూసార పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపు ద్వారా స్థిరమైన వ్యవ సాయం సాధ్యమవుతుందని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి అక్షయ్, ఎన్‌జీఓ కోఆర్డినేటర్ సంపత్, పంచాయతీ కార్యదర్శి, పొన్నగుట్ట మల్లికార్జున స్వామి ఎఫ్‌పీఓ మేనేజింగ్ డైరెక్టర్, ఎఫ్‌పీఓ డైరెక్టర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు పాల్గొన్నారు.

పెగడపల్లి కేజీబీవీల్లో స్పాట్ అడ్మిషన్లకు అవకాశం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 26-27 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 17 నుండి 20 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ఇంచార్జ్ రమ తెలిపారు. 6వ తరగతిలో ఇంటర్ మాధ్యమంలో సీఈసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 6వ తరగతిలో 10 సీట్లు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ సీఈసీలో 10 సీట్లు, ఎంపీహెచ్‌డబ్ల్యూలో 10 ఖాళీ సీట్లు ఉన్నాయని , అర్హత కలిగిన విద్యార్థినులు అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత కేజీబీవీ పాఠశాలలో హాజరై స్పాట్ అడ్మిషన్ పొందాలని కోరారు.

యువ సంగ్రామ సభను విజయవంతం చేయాలి

చందుగొల్లపల్లి, జూలై 17 (ప్రభాతవార్త):

నేడు సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం, యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో సరూర్‌నగర్ యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యువ నాయకుడు అవారి చందుపిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ పేరుతో యువత, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా యువతను నమ్మించి మోసం చేసిందని విమర్శించారు.

నీట్ -2026 ఫలితాల్లో అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





నీట్2026 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యద్భుత ప్రతిభ కనబరిచి చారిత్రాత్మక విజయాన్ని సాధించారనీఅల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ అల్ఫోర్స్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు...పట్టుదల వదలకుండా చేసే ప్రయత్నం చివరకు విజయాన్ని చేకూరుస్తుందని విద్యార్థులు నిరూపించారన్నారు. ఆకాశంలో సూర్యకిరణాలు ఎలా ప్రకాశిస్తాయో, అల్ఫోర్స్ లో విద్యార్థులు స్ఫూర్తికిరణాలుగా మెరిశారనీ తెలిపారు.ఈ ఫలితాలలో డి. రిత్విక్ 647 మార్కులతో అత్యున్నత స్థానంలో నిలువగా, సిద్దాంత్ చతుర్వేది 564, సయ్యద్ మలాజుద్దీన్ 557, వసుల శ్రుత్విక 551, గులామ్ మహమ్మద్ హుస్సేన్ 548, బత్తుల అభిజ్ఞ 541, లింగంపల్లి అనంత్ సాయి 540, నార్ల శ్రీహిత 538, శ్రేయాంశ్ ద్వివేది 537, కొండ్ల అక్షిత 522, బొమ్మవరపు రుత్విక్ 515, జక్కుల శ్రీవైత్రి 512, టి. హర్షిత 509, సిద్దం సాత్విక 508, ఎ. సత్య బ్రాహ్మణి 507, బి. అక్షర 505, నిద 502, గుంజేటి రిషిత 501, జహ్రా మాజీద్ 501 మార్కులు సాధించి సంస్థ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేశారనీ పేర్కొన్నారు. నీట్ కోచింగ్ డాక్టర్స్ 30ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా శిక్షణను అందించడంతో అల్ఫోర్స్ విజయపరంపర నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు.మొత్తం 19 మంది విద్యార్థులు 500 ఆపై మార్కులు సాధించడము విశేషమన్నారు.సుమారుగా 100 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలలలో సీట్లు సాధించగలరని ఆశిస్తున్నామనీ తెలిపారు.పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంటిత దీక్ష, పట్టుదల కృషితోనే ఇంతటి ఘన విజయం సాధ్యమైందన్నారు. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక సీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనమన్నారు..నీట్ అయినా ఐఐటి అయినా విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్స్ అని మరోసారి నిరూపితమైందన్నారు.ఇంతవరకు ప్రకటించబడిన అన్ని ఫలితాలలో అల్ఫోర్స్ ముందంజలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికై కృషి చేస్తున్న అల్ఫోర్స్ నుతల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ.వారి పిల్లలను సంస్థలో చేర్పిస్తున్నందుకు వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాననీ అన్నారు.రాబోయే కాలములో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటి, ఎన్.ఐ.టిలలో సీట్లు సాధించే విధముగా తీర్చిదిద్దుతామన్నారు. ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులను అభినందిస్తూ, ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

నీట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల సత్తా

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



నీట్-2026 ఫలితాల్లో, కరీంనగర్ శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి ఉత్తర తెలంగాణలో తమ ఆధిక్యాన్ని చాటుకున్నారనీ కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు...ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన ఈ పరీక్షలో 720 మార్కులకు గాను బి. విశ్వజీత్ రెడ్డి 575 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచారు. జి. అర్చన 492, షేక్ హుస్సేన్ 468, ఎం. సాయి సాత్విక్ 450, ఈ. అఖిల్ 448, ఎన్. భార్గవి 439, ఎన్. స్ఫూర్తి శ్రీ 436, మహేశ్వరి 436, ఎం. సాత్విక 425, సీహెచ్. శ్రీషా 425, పి. శిరీష 424, ఎన్. హారిక 410 మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను నమోదు చేశారనీ తెలిపారు. నిరంతర కృషి, పటిష్ట ప్రణాళిక, అధ్యాపకుల సమర్థ మార్గదర్శనంతోనే విద్యార్థులు ఈ విజయాలను అందుకున్నారని శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత రమేష్ రెడ్డి పేర్కొన్నారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి ప్రతి ముగ్గురిలో ఇద్దరిని వైద్యులుగా తీర్చిదిద్దుతూ ప్రత్యేక గుర్తింపు పొందామన్నారు.ఈ ఏడాది కూడా వివిధ కేటగిరీల్లో మరెందరో విద్యార్థులు మెడికల్ సీట్లు సాధించే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంటర్మీడియట్, ఎంసెట్, ఐఐటీ జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతి ఏటా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ ఉత్తర తెలంగాణలో అగ్రస్థానంలో నిలుస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు....

పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని రగుడు అంగన్వాడి కేంద్రంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



అంగన్వాడీ కేంద్రంలోని కోడిగుడ్లు, బాలామృతం, పిల్లల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. రోజూ ఎందరు పిల్లలు వస్తున్నారు, వారికి ఆట పాటల ద్వారా బోధన పై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల సేవలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోడిగుడ్లు, పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. పిల్లలు ప్రతి రోజూ కేంద్రానికి వచ్చేలా చూడాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

పంట మార్పిడి కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:సూపర్ ఎల్‌నినో ప్రభావం, వర్షాభావం, సాగునీటి కొరత పరిస్థితుల నేపథ్యంలో జిల్లాలో పంట మార్పిడి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో వేగవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ప్రస్తుత సాగు పరిస్థితులు, వర్షపాతం, సాగునీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగు అవకాశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ...సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, శ్రీరాం సాగర్ ప్రాజెక్ట్‌లో నీటి నిల్వలు కూడా పరిమితంగా ఉన్నందున సాగునీటి వినియోగంపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరం ఉండే వరి సాగు కంటే తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్ఎ ఆర్ ఎస్ ఏ డి ఆర్ వెంకటరెడ్డి , తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం విజయ భాస్కర్,డి.ఆర్.డి.వో రఘువరన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, జిల్లా హార్టికల్చర్ అధికారి లత, డిపివో మదన్ మోహన్, ఎంపిడివోలు, ఏవో లు, ఏఈవో లు, టీఏ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

పొన్నాలపల్లి గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలం పొన్నాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రూ. 25 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ గత పన్నేండేళ్లలో రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిందని వివరించారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇయ్యడం లేదని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనాలు, రైతు భరోసా కేంద్రాలు, స్మశానవాటికలుసహా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనేనని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా తెలంగాణలోని గ్రామాల్లో దాదాపు రూ.40 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. రూ.వేల కోట్లతో రోడ్లు నిర్మించినట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్, ఆర్డిఓ శ్రీధర్ బాబు, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో మహేందర్ లతోపాటు జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ లతోపాటు పలువురు పంచాయతి సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఫోర్‌లైన్ రోడ్డు పనులు వేగవంతం చెయ్యాలి

-ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

-గ్రామ సభ ద్వారా అభిప్రాయ సేకరణ జరగాలి

-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

చిగురుమామిడి, ప్రభాత వార్త :



కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు ఫోర్‌లైన్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రం, ముల్కనూరు గ్రామాల్లో కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఫోర్‌లైన్ రహదారికి సంబంధించిన భూసర్వే, అలైన్‌మెంట్ పనులను పరిశీలించారు. ఫేజ్1 కింద కొత్తపల్లి నుంచి సుందరగిరి వరకు చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్కడైనా నివాస గృహాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందా, ప్రత్యామ్నాయంగా బైపాస్ మార్గాల ఏర్పాటు సాధ్యమా అనే అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైతే గ్రామసభలు నిర్వహించి స్థానిక ప్రజల అభిప్రాయాలు సేకరించి, అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రహదారి పనులు చేపట్టాలని, భూసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులు చేపడుతూనే ప్రజల ఇళ్లకు, జీవన విధానానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల, చిగురుమామిడి తహసీల్దార్ కనకయ్య, ఆర్ అండ్ బి డీఈ కిరణ్, ఏఈ సురేష్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక

మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో

వైభవంగా అమ్మవార్ల ఉత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త:

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. వేములవాడ పట్టణంలోని తూర్పువాడ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ మత్తడి పోచమ్మ, శ్రీ బద్ది పోచమ్మ అమ్మవార్ల బోనాల పండుగను శుక్రవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించగా ఈ ఉత్సవాలకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, పలువురు కౌన్సిలర్లు ముఖ్య



అతిథులుగా విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ఆషాఢ మాస సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ సాగే బోనాల పండుగ విశిష్ట జీవన విధానాన్ని చాటుతుందన్నారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏటా ఈ ఉత్సవాలను అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించడం అభినందనీయమన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో రైతాంగం సుభిక్షంగా ఉండాలని, పట్టణ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రానున్న మరికొద్ది రోజుల్లో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణ రూపురేఖలు మారనున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, ఆలయ కమిటీ సభ్యులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అధిక ధరలకు కాంప్లెక్స్ ఎరువుల విక్రయం

నిలువు దోపిడీకి గురవుతున్న రైతులు



చందుర్తి / ప్రభాతవార్త

ఏటా పెరుగుతున్న ఎరువుల ధరలకు తోడు వ్యాపారులు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరకు ఎరవులను విక్రయిస్తున్నారు. దీంతో చందుర్తి మండల కేంద్రంతో పాటు మూడపల్లి, మర్రిగడ్డ, మల్యాల, జోగాపూర్, గ్రామాల్లో రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. మండలంలో ఎమ్మార్పీకి మించి ఎరువులను విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులు చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు విక్రయించే ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఆయా కంపెనీలకు ఇస్తుంది. ఆ సబ్సిడీ పోనూ కంపెనీలు ఎమ్మార్పీ ధరను నిర్ణయించి, వ్యాపారులు రైతులకు విక్రయిస్తున్నారు. సాధారణంగా రైతులు ప్రతి ఏటా గ్రామాల్లో ఎరువులను ఎక్కువగా ఉద్దెరకు కొనుగోలు చేస్తారు. పంట విక్రయించిన తర్వాత తిరిగి చెల్లింపులు చేస్తుంటారు. పంటలకు యూరియాతో పాటు డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్ ఎరువులు వేస్తారు. ఇవి అధిక ధర ఉండడంతో వ్యాపార ల వద్ద ఉద్దెరకు కొనుగోలు చేస్తారు. దీనిని ఆసరా జేసుకుని ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయించకుండా ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు చెబతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధిక ధరలకు ఎరువులను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండ లంలోని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై మండల వ్యవసాయశాఖ అధికారిని దుర్గరాజును వివరణ కోరగా ఎరువుల దుకాణాల యజమానులు సంచి పై ఉన్న ధరకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యర్థ పదార్థాల సమీక్షకు సగం మంది సర్పంచులు డుమ్మా

అప్పుడే సర్పంచులకు

పదవిపై వ్యామోహం తగ్గిందా

తల్లాడ జులై 17: ప్రభాతవార్త

వ్యర్థ పదార్థాల పై గ్రామపంచాయతీ సర్పంచులకు నిర్వహించిన సమీక్ష సమావేశానికి సగం మంది కి పైగా సర్పంచులు డుమ్మా



ప్రణాళిక మూడు సంవత్సరాలు 2026 27 2027 28 మరియు 2028 29 చేపట్టే



కొట్టారంటే అప్పుడే వారికి పదవిపై వ్యామోహం తగ్గిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి శుక్రవారం రైతు వేదికలో గ్రామపంచాయతీ సంబంధించి తెలంగాణ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివి జి ఆర్ ఏ ఎం ఈ మరియు ఎస్ డబ్ల్యూ ఎం వేస్ట్ మేనేజ్మెంట్ వ్యర్థాల నిర్వహణపై ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు ఎం పి ఓ ఆర్ హరికృష్ణ శిక్షకుడు పరశురాం గ్రామపంచాయతీ సర్పంచులకు సమీక్ష సమావేశం నిర్వహించారు సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు అందరు కూడా హాజరు కాకపోవడం గమనార్హం ఏది ఏమైనా మండలంలో 27 గ్రామపంచాయతీ లకు గాను 9 మంది సర్పంచులు కూడా హాజరు కాలేదంటే అప్పుడే సర్పంచ్లకు పదవిపై అనాశక్తి నెలకొంది లేక గ్రామపంచాయతీలో షాడోలు ఎక్కువయ్యారని ప్రశ్నలు తలెత్తుతున్నాయి ఈ సందర్భంగా ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచులు ప్రణాళికలు రూపొందించడంలో అగ్రభాగాన ఉండాలని గ్రామపంచాయతీలకు జవాబు దారి సర్పంచ్ అనే విషయాన్ని మర్చిపోకూడదని వెల్లడించారు కార్యక్రమంలో తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు కటికి కిరణ్ ఎర్రమల రామ్మోహన్ రెడ్డి తాళ్ల రాణి ఏపీఓ సిహెచ్ కోటయ్య పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

జనగామలో "మ్యాజిక్ డ్రైన్" కు శ్రీకారం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

గ్రామాల్లో మురికినీరు రోడ్లపై నిల్వఉండడం, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తడం, దోమల వ్యాప్తిపెరగడం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారంచూపే లక్ష్యంతో జనగామ జిల్లా యంత్రాంగం వినూత్న అడుగు వేసింది. సాధారణ కాలువల నిర్మాణానికి భిన్నంగా శాస్త్రీయ పద్ధతిలో రూపొందించిన " మ్యాజిక్ డ్రైన్ " విధానాన్ని తొలిసారిగా జనగామ మండలం వడ్లకొండ గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తోంది. ఈ విధానం విజయవంతమైతే జిల్లా లోని ఇతర గ్రామాలకు విస్తరించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.సాధారణంగా మురికినీరు కాలువల ద్వారా బయటకు వెళ్లి చెరువులు, వాగుల్లో కలుస్తుంది. అయితే మ్యాజిక్డ్రైన్లో మురికినీరు బయటకు వెళ్లకుండా, శుద్ధి చెందుతూ క్రమంగా భూమిలోకి ఇంకిపోయేలా ప్రత్యేక నిర్మాణాన్ని రూపొందించారు. దీంతో నీటి నిల్వలు తగ్గడంతోపాటు భూగర్భ జలాలు కూడా పెరిగేఅవకాశం ఉంటుంది.

– శాస్త్రీయంగా రూపొందించిన నిర్మాణం..:

ఈ ప్రాజెక్టులో సుమారు 30చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు సోక్పిట్లు ఏర్పాటు



చేస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కడా ఆగకుండా ప్రత్యేక వాలుతో (స్లోప్) డ్రైన్ నిర్మిస్తున్నారు. నీరు ఒక సోక్పిట్ నుంచి మరో సోక్పిట్కు చేరుతూ సహజసిద్ధంగా భూమిలోకి ఇంకిపోయే విధంగా వ్యవస్థను రూపొందించారు.సోక్పిట్లలో నీటి శుద్ధికోసం వివిధ పరిమాణాల కంకరను పొరలుగా అమర్చుతున్నారు. పైభాగంలో చిన్నకంకర, మధ్యలో మధ్యస్థకంకర, దిగువన పెద్దకంకరను నింపడం ద్వారా నీరు సహజంగానే ఫిల్టర్ అవుతుంది. అదనంగా 150 జీఎస్ఎం జియోటెక్స్టైల్ ఫాబ్రిక్ వినియోగించడం వల్ల మట్టి కంకరల్లో కలవకుండా, వ్యవస్థ ఎక్కువ కాలం పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

– గ్రామీణ పారిశుద్ధ్యానికి కొత్త దారి..:

ఈవిధానం అమలుతో గ్రామాల్లో రోడ్లపై మురికినీరు నిల్వఉండే పరిస్థితి తగ్గనుంది. దోమలవ్యాప్తి, దుర్వాసన, అపరిశుభ్ర వాతావరణం వంటి సమస్యలు తగ్గడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు కూడా ఇది దోహదపడనుంది. మరోవైపు భూమిలోకి ఇంకే నీటిద్వారా భూగర్భ జలాల మట్టం పెరిగే అవకాశం ఉండటంతో నీటి సంరక్షణకు కూడా ఈ ప్రాజెక్టు ఉపయోగపడనుంది.

– పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్..:

వడ్లకొండ గ్రామంలో కొనసాగుతున్న మ్యాజిక్ డ్రైన్ నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్కుమార్ ఝా పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, డ్రైన్వాలు, సోక్పిట్ల ఏర్పాటు, జియోటెక్స్టైల్ ఫాబ్రిక్ వినియోగం తదితర అంశాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రతీప్రాంత పరిస్థితులకు అనుగుణంగా సోక్పిట్లను ఏర్పాటు చేయాలని, నాణ్యతలో ఎలాంటి రాజీపడకుండా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. నీరుసు లభంగా భూమిలోకి ఇంకిపోయేలా శాస్త్రీయ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ భాస్కర్, ఈజీఎస్ పీడీ సూరి, ఎంపీడీవో మహేష్ నాయక్, సర్పంచ్ రామ్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శన



గొల్లపల్లి, ప్రభాతవార్త:

ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు.మండలంలోని రాపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గజ్జల దుబ్బయ్య మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను, అదే గ్రామానికి చెందిన కళ్లేపల్లి గౌతమి మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన గౌతమి పిల్లలకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వారి సమస్యలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బుర్ర సుధారాణిభూమయ్య, కొలగాని జలంధర్, మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్, నాయకులు మరంపల్లి అర్జున్, గంగన్న, గంగరాజం తదితరులు పాల్గొన్నారు

అమ్మవారికి శాకంబరి అలంకరణ

తల్లాడ జులై 17: ప్రభాతవార్త

ఆషాడ మాసం లో అమ్మవారికి మూడో రోజు శాకంబరి అలంకరణ ఘనంగా నిర్వహించారు కోట మైసమ్మ తల్లి విగ్రహం వద్ద బాలనాగు భారతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఆలయ కమిటీ చైర్మన్ లగడపాటి నెహ్రు మాధవి పాల్గొన్నారు



మత శిశు కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలో మాత శిశు కేంద్రం సందర్శించారు మాజీ మంత్రిబి ఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి . నాయకులు తాటిపర్తి రాంచంద్ర రెడ్డి ప్రసూతి అయిన ఆడపడుచులను కలిసి శుభాకాంక్షలు తెలిపారుజీవన్ రెడ్డి మాట్లాడుతూ.కేసీఆర్ కిట్ ఇస్తున్నార అని అడిగారు అక్కడి మహిళ నాకు బిడ్డ పుట్టినప్పుడు కేసీఆర్ కిట్ ఇచ్చారు ఇప్పుడు ఇవ్వడం లేదు అని అన్నారుఈ ప్రభుత్వం వచ్చాక ఏది రావడం లేదు అని అక్కడి మహిళలు జీవన్ రెడ్డి కి తెలిపారుజీవన్ రెడ్డి గారు జననీ మాత శిశు సురక్షణ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిపి మగ శిశువుకు 12,000 రూపాయలు ఆడ శిశువుకు 13,000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే డబ్బులకు రాష్ట్ర ప్రభుత్వం కలిపి కేసీఆర్ కిట్ ఇచ్చారుఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ కిట్ 2 సంవత్సరాల నుండి ఇవ్వడం లేదు13,000 రూపాయలతో పాటు 3,000 రూపాయల విలువ చేసే పిల్లలకు పౌడర్ ఆయిల్ తో పాటు కిట్ వస్తుండే ఇప్పుడు రావడం లేదు గర్భంతో ఉన్నప్పుడు అడబిడ్డలకు న్యూట్రిషన్ కిట్ వస్తుండే ఇప్పుడు ఏవి ఇవ్వడం లేదని ఆడపడుచులు అడుగుతున్నారు అని అన్నారుగతంలో కేసీఆర్ అడబిడ్డలను దృష్టిలో పెట్టుకొని ప్రసూతి భారం కాకూడదు అని అమలు చేసిన కేసీఆర్ కిట్ నిలిపివేయడం సరికాదుకానీ కేసీఆర్ కిట్ రావడం లేదు అని ప్రసూతికి వేరే చోటుకు వెళ్లకూడదు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలి అది మన హక్కుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేస్తానని మహిళలకు ఇస్తా అన్న 2,500 లేవు గతంలో కేసీఆర్ గారు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదు

3లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 49వ వార్డు కు చెందిన లవంగ లింగంఊపిరి తిత్తుల సమస్య తో బాధపడుతూ చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులు పోతునుక మహేష్ ఎమ్మెల్యే దృష్టికి లింగం అనారోగ్యం విషయాన్నీ తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం సహాయ నిధి ద్వారా 3లక్షల ఎల్ ఓ సి నీ లింగం కొడుకు నాగరాజు, కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో అందజేశారు.వెంట డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య,నాయకులు లవంగ గంగాధర్ ,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

రికార్డులు సక్రమంగా నిర్వహించాలని డీలర్లకు అధికారుల సూచనలు

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండల కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్రయ దుకాణాల్లో విజిలెన్స్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు దుకాణాల రికార్డులను పరిశీలించి, డీలర్లు తప్పనిసరిగా రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రికార్డులు సరిగా నిర్వహించని దుకాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ఆన్‌లైన్ స్టాక్‌కు, భౌతిక స్టాక్‌కు ఎలాంటి తేడాలు లేకుండా చూసుకోవాలని, విక్రయాలు జరిగిన వెంటనే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్, కరీంనగర్ విజిలెన్స్ సీఐ వరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.



సినీ రంగంలో రాణిస్తున్న తేలుకుంట వాసి మేకల శ్రీకాంత్

జూలపల్లి,ప్రభాతవార్త:



మిస్టర్ మిడిల్ క్లాస్ సినిమా డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,నిర్మాత నూతి చందు ద్వారా జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన మేకల శ్రీకాంత్, సినీ హీరో శ్రీకాంత్,లయ తో నటించిన సినిమాలో తొలిసారిగా అవకాశం ఇచ్చారని ఈ అవకాశం ఇచ్చినందుకు నూతి చందు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా తేలుకుంట గ్రామ యువకుడు సినీ రంగంలో నటిస్తున్నందుకు గ్రామస్తులు, స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు. మరిన్ని సినిమాలో నటించి ఉన్నత శిఖరానికి చేరాలని కోరుకున్నారు.

సరూర్‌నగర్ హామీల అమలుపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలి

ఓదెల, ప్రభాతవార్త:

సరూర్‌నగర్ యూత్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ యువత అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, విద్యా రుణాలు, ఎలక్ట్రిక్ స్కూటర్ల పంపిణీ వంటి హామీలు అమలు చేశారా? అనే విషయంపై శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. యువత సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ నెల 18న కేటీఆర్ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే సభకు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సర్ పరములు అందజేయాలి

ఎస్ఐఆర్ నమోదు శాతం పెంచాలి

బి.ఎల్.ఓలతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సర్ పరములు త్వరగా అందజేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల అర్బన్, రూరల్ మండలాల పరిధిలో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం పురోగతి, నమోదు శాతాలపై జగిత్యాల ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని బి.ఎల్.ఓలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపించి, వాటిని త్వరితగతిన బి.ఎల్.ఓలకు అందజేసేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వామి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్, రూరల్ మండల తహసీల్దార్ లు రామ్ మోహన్, హకీమ్, సూపర్వైజర్లు, బి.ఎల్.వో లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి ఆవాసంలో ఉచిత ఆరోగ్య శిబిరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగిత్యాల ధరూర్ క్యాంపులోని వాల్మీకి ఆవాసంలో శుక్రవారం విద్యార్థులకు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గుండేటి అర్జున్, చర్మవ్యాధుల నిపుణులు డా. ఎనగందుల నరేష్ ఆవాసం పూర్వ విద్యార్థి డా. నరేంద్ర (అనస్థీసియా) దంత వైద్య నిపుణులుడా. బాశెట్టి హర్షవర్ధన్ ఆర్.ఎం.పి, పిఎంపీల సంఘం బాధ్యులు డాక్టర్ ధనుంజయ, డాక్టర్ గోపాల చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో విద్యార్థుల ఎత్తు బరువు కొలిచి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలు, మంచి ఆహార అలవాట్లు, ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎలా జాగ్రత్త పడాలో విద్యార్థులకు వివరించారు. ఆవాస విద్యార్థుల కోసం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేసిన వైద్యులకు ఆవాస నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాస కార్యదర్శి మదన్ మోహన్ రావు, సభ్యులు డాక్టర్ ధనుంజయ, అశోక్ రావు, ఆవాస ప్రముఖ మల్లేశం, సత్యనారాయణ పాల్గొన్నారు.

బాధితులు ఎస్సీ ఎస్టీ కమిషన్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి

తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు యాసర్ల రాజకుమార్ తిమోతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బాధితులు ఎస్సీ ఎస్టీ కమిషన్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు యాసర్ల రాజకుమార్ తిమోతి కోరారు. శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీ నారాయణ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో ఉదయం 10.30 గంటలకు సమీక్ష సమావేశంలో పాల్గొంటారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు, ఎస్సీ ఎస్టీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన భూ బాధితులు వారికి జరిగిన అన్యాయాలు, లీడ్ క్యాంపు పరిశీలన, బ్యాక్ లాగ్ పోస్టులకు సంబంధించి తదితర అంశాలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, సంబంధిత ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని జిల్లాలోని ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని పిలుపునిచ్చారు.

ఎన్టీపీసీ కార్మిక సంఘం కార్యాలయంలో కామ్రేడ్ నాగన్న సంతాప సభ

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ కార్మిక సంఘం కార్యాలయంలో శుక్రవారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవాధ్యక్షులు అమరుడు కామ్రేడ్ నాగన్న సంతాప సభ కరపత్రాన్ని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు చిలుక శంకర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవ సాంస్కృతిక ఉద్యమంలో నాలుగు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలందించిన కామ్రేడ్ నాగన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. జూలై 19, ఆదివారం ఉదయం 10 గంటలకు ఎన్టీపీసీ కార్మిక సంఘం కార్యాలయం వద్ద నిర్వహించే సంతాప సభకు కార్మికులు, ప్రజలు, కవులు, రచయితలు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి. బుచ్చన్న, పి. స్వామి, ఆర్. రాయమల్లు, పి. వెంకటస్వామి, చందు, డి. నర్సయ్య, చిరంజీవి, మహేందర్ పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో ఒంటరి మహిళా రైతులకు ఆర్థిక స్వావలంబజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపుప్రభుత్వ రాయితీలతో పాటు కలెక్టర్ నిధుల నుండి అదనపు ఆర్థిక సాయంపెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఆయిల్ పామ్ సాగుతో ఒంటరి మహిళా రైతులకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల రైతులు నష్టపోకుండా వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఒంటరి మహిళా రైతులకు ఆయిల్ పామ్ సాగు పై ప్రత్యేక ప్రోత్సాహకం అందిస్తామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా నాణ్యమైన మొక్కల సరఫరాతో పాటు అంతర పంటల సాగు, తోట నిర్వహణ కోసం 4 సంవత్సరాల పాటు ప్రభుత్వం రాయితీలు అందజేస్తోందని తెలిపారు. జిల్లాలో పట్టా భూమి కలిగి ఆయిల్ పామ్ సాగు చేయదలచిన ఒంటరి మహిళా రైతులకు ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అందించే 4 సంవత్సరాల రాయితీలతో పాటు, రైతుకు అయ్యే అదనపు వ్యయాన్ని కలెక్టర్ ఆధీనంలోని నిధుల ద్వారా ప్రత్యేక రాయితీగా అందించనున్నట్లు వివరించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించడం, రైతులను ప్రత్యామ్నాయ లాభదాయక పంటల వైపు ప్రోత్సహించడం, అలాగే ఒంటరి మహిళలను ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చేయడం ప్రధాన లక్ష్యంగా ఈ ప్రత్యేక ప్రోత్సాహకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ఒంటరి మహిళా రైతులు ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ సాగు చేపట్టి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను పొందాలని కోరారు.

రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన తిరుమలగిరి చేనేత సహకార సంఘ పాలకవర్గం.

తిరుమలగిరి జూలై 17 ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకట రమణ ను తిరుమలగిరి చేనేత సహకార సంఘం అధ్యక్షులు వంగరీ బ్రహ్మం నేతృత్వం లో పాలకవర్గ సభ్యులు హైద్రాబాద్ లోని చేనేత భవన్ లోగల రాష్ట్ర చేనేత



కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకట రమణ ను వారి కార్యాలయం నందు మర్యాద పూర్వకముగా కలిసి ఇటీవల ఎన్నికలలో విజయం సాధించి నూతనముగా ఏర్పడిన పాలకవర్గాన్ని వారికి పరిచయం చేసి తిరుమలగిరి చేనేత సహకార సంఘం మరియు చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేయడం జరిగింది.అందుకు వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు తుమ్మ చంద్ర మోళి,చేనేత సహకార సంఘం కార్యదర్శి చింతకింది సోమనారాయణ,ఉపాధ్యక్షులు ఏలే అంజయ్య,కోశాధికారి ఏలే మల్లయ్య,డైరెక్టర్లు మద్దూరి శేషగిరి,చింతకింది యాదగిరి,ఏలే శ్రీనివాస్ ,మద్దూరి విజయ,తుమ్మ కళావతి,సభ్యులు వంగరి సోమయ్య,మద్దూరి ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా అర్వపల్లి సంత వేలం పాట..

రూ.1.85 లక్షలకు దక్కించుకున్న ముద్రబోయిన శేఖర్

జాజిరెడ్డిగూడెం, జులై 17 (ప్రభాత వార్త):

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వారాంతపు పశువుల సంత కాంట్రాక్టు హక్కుల కోసం శుక్రవారం గ్రామ



పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంలో మొత్తం 9 మంది పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన పోటీలో భైరబోయిన ప్రభాకర్, ముద్రబోయిన శేఖర్ మధ్య తీవ్ర పోటీ నెలకొనగా, చివరకు రూ.1,85,000 అత్యధిక ధర పలికి ముద్రబోయిన శేఖర్ సంత కాంట్రాక్టు హక్కులను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాయిని వీరస్వామి, మామిడి మల్లేష్, మానస, సంపత్, రేణుక, మాజీ ఎంపీటీసీ కనుకు శ్రీనివాస్,భైరబోయిన సైదులు, పెద్దులు,కట్టెల మల్లేష్, వీరయ్య, శ్రీను, శ్రీరాములు పాల్గొన్నారు.

పరీక్షలకు అనుమతించాలని లా విద్యార్థుల నిరసన...

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

శాతవాహన యూనివర్సిటీలో అటెండెన్స్ నిబంధనల వ్యవహారం మరోసారి వివాదాస్పదంగా మారినట్లు తెలుస్తోంది....ఎటువంటి స్పష్టమైన అంతర్గత అటెండెన్స్ నిబంధనలు లేకపోయినా,అటెండెన్స్ పేరుతో తమను



పరీక్షలకు అనుమతించడం లేదని లా విద్యార్థులు ఆరోపిస్తూ, శుక్రవారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ద్వారం దగ్గర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ లా విద్యార్థులు షాదుల్లాబాబా,ప్రమోద్, శ్వేత,శ్రీనిక,కవిత,శివాజీమాట్లాడుతూ లా దినోత్సవం రోజున కాబోయే న్యాయవాదులకు పరీక్షలు రాయకుండా అడ్డంకులు సృష్టించడం సరికాదని ఆరోపించారు.కార్యాలయంలో వైస్ చాన్సలర్ అందుబాటులో లేకపోవడంతో, వారి కుర్చీకి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు వెనక్కి తగ్గమని విద్యార్థులు స్పష్టం చేశారు.అనంతరం యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద బైఠాయించి సుమారు 5 గంటల పాటు నిరసన కొనసాగించారు. ఈ విషయమై యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ ను వివరణ కోరగా నిబంధనల మేరకు విద్యార్థులకు పరీక్ష రాసే అవకాశం కల్పించామన్నారు.

ట్యాలీ ఆధారిత అకౌంటింగ్ నైపుణ్యాలతో ఉపాధి పెరుగుతుంది

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

ట్యాలీ అకౌంటింగ్ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ పేర్కొన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థుల కోసం మూడు రోజుల పాటు నిర్వహించిన ఖికంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ ట్యాలీ ఈఆర్పీ 9ఖి వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠ్యపుస్తక పరిజ్ఞానంతో పాటు ట్యాలీ, జీఎస్టీ, పేరోల్ వంటి సాంకేతిక నైపుణ్యాలను అలవర్చుకోవడంతో నేటి పోటీ ప్రపంచంలో సులభంగా ఉపాధి పొందవచ్చని అతిథులు సూచించారు. వర్క్‌షాప్‌లో భాగంగా కంపెనీ క్రియేషన్, ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్, ఆర్థిక నివేదికల తయారీ, డేటా భద్రత వంటి అంశాలపై 60 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు అతిథులు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ డి. హరికాంత్, వివిధ విభాగాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

.వైద్యాధికారి డా. బి. దుర్గా ప్రసాద్

కమలాపూర్: ప్రభాత వార్త.

వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డా. బి. దుర్గా ప్రసాద్ సూచించారు.రాష్ట్రీయ బాల స్వస్థ్ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. డా. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఎక్కువగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల ఇంటి చుట్టూ పాఠశాల ఆవరణలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని విద్యార్థులకు సూచించారు.వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని, బయట నుండి వచ్చిన వెంటనే, భోజనానికి ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఎప్పుడూ వేడిగా, తాజాగా వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని, కాచి చల్లార్చిన నీటిని తాగడం మంచిదని చెప్పారు. జ్వరం, దగ్గు, అలసట లేదా ఛాతీ నొప్పి వంటి లక్షణాలు రెండు రోజులకు మించి ఉంటే నిరక్ష ్యం చేయకుండా వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సహాయం తీసుకోవాలని సలహా ఇచ్చారు.అనంతరం పాఠశాలలోని వంటశాల, సరుకుల నిల్వ గదులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించి పాఠశాల ప్రిన్సిపాల్ డా. తాడూరి రవీందర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ..డా. టి. కవిత, ఫార్మసీ అధికారి దినేష్ బాబు, హెల్త్ సూపర్వైజర్ జె. దీప ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వృత్తి రక్షణకై మూడు రోజుల పాటు విశ్వకర్మల సామూహిక బంద్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పెరుగుతున్న ధరలు, కార్పొరేట్ కంపెనీల పోటీ కారణంగా విశ్వకర్మల వృత్తి రక్షణ కోసం ఈనెల 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు సామూహిక బంద్ చేపడుతున్నట్లు విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ లో సంఘం పట్టణ అధ్యక్షులు నందగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ... బంద్ సందర్భంగా జూలై 18వ తేదీన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీ నిర్ణయించిన నూతన ధరల పట్టికను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే బంద్ ముగింపు రోజైన జూలై 20వ తేదీన విశ్వకర్మల సమస్యలపై శాంతియుత ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. సంఘం నిర్ణయించిన ఈ బంద్‌కు విశ్వకర్మ సోదరులందరూ తప్పనిసరిగా సహకరించాలని, ఎవరైనా సంఘం నిర్ణయాన్ని ధిక్కరించి పనులు చేపడితే వారిపై సంఘం పరంగా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులు రావుల వేణు, రాంపల్లి భిక్షపతి, నాయకులు బాణాల వివేకానందచారి, పంచకోటి సత్యనారాయణ, ఎదులాపురం సదానందం, సజ్జనపు రవీందర్, చల్లూరి రమేష్, ఉప్పల ప్రసాద్ పాల్గొన్నారు.



ఈ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి..

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు. అనంతరం చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో ఎంజాయ్ మెంట్ రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షి ంచారు. రీ సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి , ఉల్లంపల్లి గ్రామాల్లో ఇప్పటివరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయింది, ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉంది, పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో భూమి విస్తీర్ణం ఎంత ఉందని ఆరా తీశారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితత్వంతో రీ సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం 7 గ్రామాల్లో ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ షర్మిల తహసీల్దారులు శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

